విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు | ఆదివారం 16-03-2025 | సంపుటి : 11 | సంచిక : 61 | పేజీలు : 8 | వెల: రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# రెట్టింపుగా పనిచేస్తా.. సహకారం ఇవ్వండి



పశ్చిమగోదావరి, మార్చి 15: జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. స్వచ్ఛ్ దివస్ కార్యక్రమంలో భాగంగా తణుకులో ఏర్పాటు చేసిన ప్రజావేదిక వద్ద ప్రజలతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంను ప్రజలు పలు ప్రశ్నలు వేశారు. దానికి చంద్రబాబు సమాధానం ఇచ్చారు. '47 ఏళ్ల క్రితం అసెంబ్లీకి వెళ్ళాను. 41 ఏళ్లుగా అసెంబ్లీకి వెళుతున్నాను. పదేళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేశాను. నా జీవితం అంతా అలుపెరుగని పోరాటం. నా చివరి రక్తపు బొట్టు వరకు మీకు సేవ చేయాలనేదే నా సంకల్పం. ఇప్పటి వరకు ఎంత పనిచేశానో, రాబోయే 5, 10 ఏళ్లలో అంతకంటే రెట్టింపుగా పనిచేస్తాను. మీ సహకారం ఇవ్వండి. రాబోయే 22 ఏళ్లలో మన రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్‌గా చేస్తాను' అని చంద్రబాబు తెలిపారు.అలాగే అడిగిన మరికొన్ని ప్రశ్నలకు కూడా సీఎం రిప్లై ఇచ్చారు. ఆరోగ్యశ్రీలో కొన్ని టెస్టులు చేయడం లేదని నందిని అనే మహిళ ప్రశ్నించారు. అలాగే పెన్షన్ కోసం సదరం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసినా ఇవ్వడం లేదని మరొకరు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ముఖ్యమంత్రి సమాధానమిస్తూ.. 'నేను వచ్చింది మీకు బాధ్యతలు కూడా గుర్తు చేయడానికి. ఇలా ఏ సీఎం అయినా నాలాగా వచ్చారా.. ఎవరికైనా మైక్ ఇచ్చారా.. ఎవరైనా వచ్చినా పరదాలు కట్టుకుని వచ్చారు.. విమానంలో అలా తిరిగి వెళ్ళిపోయేవారు. ఇది ప్రజా ప్రభుత్వం.. సంక్షేమం, అభివృద్ధి రెండు చేయాలనేదే నా అభిమతం. 2004లో టీడీపీని గెలిపించి ఉంటే ఏపీ ఎక్కడికో వెళ్ళిపోయేది. 2019లో నన్ను గెలిపించి ఉంటే, విభజన రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెంది ఉండేది. దానిలో నా తప్పు ఉంది. గుజరాత్‌లో స్థిరమైన ప్రభుత్వం వలన అభివృద్ధి సాధ్యమైంది. స్థిరమైన ప్రభుత్వం ఉంటే అభివృద్ధి స్థిరంగా సాగుతుంది" అని చెప్పుకొచ్చారు. ఏపీలో ఇప్పుడు ఉన్నది ప్రజాప్రభుత్వమన్నారు. వైసీపీకి అధికారం ఇస్తే ఏపీని అంధకారంలోకి నెట్టేశారని మండిపడ్డారు. వేరే వాళ్లు వస్తే ఏదో చేస్తారని ఓట్లేశారన్నారు. ఐదేళ్లలో విపరీతంగా అపవులు చేసి వెళ్లారని సీఎం వ్యాఖ్యలు చేశారు.

**స్వచ్ఛాంధ్ర ఉద్యమం...**మన ఆరోగ్యానికి ఎందుకు ఇబ్బందులు వస్తున్నాయో ఆలోచించాలన్నారు. తిండి, తాగేనీరు, అపరిశుభ్రత వలన వస్తున్నాయని కూడా గమనించాలన్నారు. ఆరోగ్య శ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్‌తో 25 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపొందించామన్నారు. విజన్ రూపొందించడమే కాదని.. తలసరి ఆదాయం పెరిగిందా లేదా అని పరిశీలిస్తున్నామని అన్నారు. వారసత్వంగా 87 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలిపోయారని...దానిని తీయడానికి నాలుగైదు నెలలు పడుతుందన్నారు. స్వర్ణాంధ్ర కోసం ఉద్యమం చేస్తూనే, స్వచ్ఛాంధ్ర కోసం ఉద్యమం చేయాలన్నారు. వేస్ట్ ఎనర్జీ కింద కంపోస్టు తయారుచేయడానికి ఒక టెక్నాలజీ వచ్చిందని తెలిపారు. బయో డైవర్సిటీ పేరుతో 10 లక్షలతో మెటీరియల్ పెడితే, కంపోస్టు తయారు చేయవచ్చని చెప్పారు. తణుకు ఎన్టీఆర్ పార్క్‌ను తాను డెవలప్ చేశానని.. కానీ దానిని నాశనం చేశారని ఫైర్ అయ్యారు.

**ప్లాస్టిక్ ప్రమాదకరం...**'ఒక బాధ్యత కలిగిన ప్రభుత్వం వచ్చినపుడు, మీరు కూడా బాధ్యతతో వ్యవహరిస్తే, మంచి ఫలితాలు వస్తాయి. ఒకప్పుడు పారిశుధ్య కార్మికులను చులకనగా చూసేవారు. వారు మన ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు. వారిపై గౌరవం పెరిగింది.. మునిసిపల్ కార్మికులు అందరిని ఆదుకుంటాం. మీ పరిసరాలు, మీ ఇల్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. సమాజం కోసం, స్వర్ణాంధ్ర కోసం స్వచ్ఛందంగా పనిచేయడానికి ముందుకు వచ్చారు..వారిని అభినందించాలి. వారి కోసం ఒక యాప్‌ను రూపొందిస్తాం. ప్లాస్టిక్ చాలా ప్రమాదకరం.. పశువులు వాటిని తిని, చనిపోతున్నాయి. ప్లాస్టిక్ వలన తినే తిండి కూడా విషం అయిపోతున్నది. క్యాన్సర్ వచ్చినప్పుడు బాధ పడుతున్నాం. కానీ క్యాన్సర్ కారణమైన ఆహారం గురించి ఆలోచించాలి. రాష్ట్రంలో క్యాన్సర్ రాకుండా చేయడానికి నోరి దత్తాత్రేయుడుని సలహాదారుగా నియమించాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై యుద్ధమే చేయాలి. దానివలన చెడు పరిణామాలు ఉన్నాయి. ప్రమాదకరమైన ప్లాస్టిక్ తయారుచేసే వారిని నియంత్రిదా&ధం' అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.కాగా.. స్వచ్ఛ దివస్‌లో పాల్గొనేందకు ఈరోజు (శనివారం) ఉదయం తణుకు చేరుకున్న సీఎం చంద్రబాబుకు మంత్రులు, పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. మంత్రి నిమ్మల రామానాయుడు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభి రామ్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అశ్మి, తణుకు యంయల్‌ఏ ఆరుమిల్లి రాధాకృష్ణ, యంయల్‌ఏలు పులపర్తి రామాంజనేయులు, బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్, పితాని సత్యనారాయణ, మద్దిపాటి వెంకటరాజు, శాసనమండలి మాజీ విప్ అంగర రామ్మోహన్.. సీఎంకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ఆపై తణుకు జెడ్పీ బాలుర హైస్కూల్లో ఏర్పాటు చేసిన ప్రజావేదిక వద్దకు చేరుకున్న సీఎం.. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. పర్యావరణాన్ని హితం చేసే డిస్పోజబుల్ వస్తువుల ప్రదర్శనను కూడా తిలకించారు సీఎం. అలాగే ప్రజావేదికపై నుంచి స్వచ్ఛాంధ్రపై విద్యార్థినల గీతాలాపన అందరినీ ఆకట్టుకుంది. అలాగే రాష్ట్రంలో ఉత్తమ పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించిన పలువురిని సీఎం సత్కరించి, మెమొంటోలు బహుకరించారు.

## నన్ను కూడా కొట్టారు..ఏడు రోజులు జైలు తిండి తిన్నా




గోలాఘాట్: కాంగ్రెస్ హయాంలో ఒకప్పుడు అసోంలో తనకు ఎదురైన అనుభవాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా గుర్తుచేసుకున్నారు. అసోం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తనను కొట్టడం, జైలులో పెట్టడం జరిగిందని, ఏడు రోజుల పాటు జైలు తిండి తిన్నానని అమిత్‌షా చెప్పారు. అసోంలోని డెర్గావ్‌లో "లచిచ్ బర్ఫుకాన్ పోలీస్ అకాడమీ"ని శనివారంనాడు ఆయన ప్రారంభించారు. ఈశాన్య రాష్ట్రాలైన అసోం, మిజోరంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా ఆయన ఇక్కడకు వచ్చారు."అసోంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నన్ను కూడా కొట్టారు. అప్పుడు ముఖ్యమంత్రిగా హితేశ్వర్ సైకియా ఉన్నారు. మేము ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా "అస్సాం కీ గాలియాన్ సునీ హై, ఇందిరా గాంధీ ఖూనీ హై" అనే నినాదులు ఇచ్చేవాళ్లం. నేను కూడా అసోంలో జైలు తిండి తిన్నాను. అసోంని కాపాడేందుకు యావద్దేశం నుంచి ప్రజలు వచ్చారు. ఈరోజు అసోం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తోంది" అని అమిత్‌షా తెలిపారు. అసోం సీఎంగా హితేశ్వర్ సైకియా 1983-85, 1991-1996 వరకూ ఉన్నారు.మెఘులులకు వ్యతిరేకంగా విజయం సాధించడంలో అసోంకు సహకరించిన పోరాట యోధుడు లచిత్ బర్ఫుకాన్ అని, ఆయన పేరును పోలీసు అకాడమీకి పెట్టిన సీఎం హిమంత్ శర్మ అభినందనీయుడని అమిత్‌షా అన్నారు. లచిత్ బర్ఫుకాన్ అసోంకే పరిమితమైనప్పటికీ ఆయన బయోగ్రఫీ 23 భాషల్లో వెలువడి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. రాబోయే ఐదేళ్లలో లచిత్ బర్ఫుకాన్ పోలీసు అకాడమీ దేశంలోనే నెంబర్ వన్ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రి సర్బానంద్ సోనోవాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్-ఆధార్ కార్డు సీడింగ్‌పై సీఈసీ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి15 :ఓటరు ఐడీల్లో జరిగిన అవకతవకల ఆ సమస్యను పరిష్కరించేందుకు భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేటివ్ సెక్రటరీతో పాటు యూఐడీఏఐ సీఈవోతో భేటీకానున్నారు. ఓటరు ఐడెంటిటీ కార్డును.. ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాలన్న అంశంపై చీఫ్ ఎలక్షన్ కమీషనర్ నిర్ణయం తీసుకోనున్నారు. ఎలక్టోరల్ డేటాలో జరుగుతున్న అక్రమాలకు చెక్ పెట్టే ఆలోచనతో ఓటరు-ఆధార్ కార్డు సీడింగ్ గురించి చర్చించనున్నారు. అయితే వాలంటరీ పద్ధతిలో ఆధార్ డేటాబేస్‌తో ఓటరు ఐడీలను సీడింగ్ చేసే అవకాశం ఇప్పటికే ఉన్నది. కానీ అక్రమాలు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో.. ఈ ప్రక్రియను కచ్చితంగా పాటించే రీతిలో చర్యలు చేపడుతున్నారు. ఉడాయ్ సీఈవోను కూడా చీఫ్ ఎన్నికల అధి కారి ఈ అంశంపై కలవనున్నారు. ఇటీవల ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో .. ఓటరు రోల్స్‌లో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది.

## భాషా వివాదంపై స్పందించిన పవన్ కల్యాణ్..



అమరావతి, మార్చి 15: భాషా వివాదంపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన పవన్.. ఒక భాషను బలవంతంగా విధించడం లేదా ఒక భాషను వ్యతిరేకించడం సరికాదన్నారు. ఈ రెండూ భారత జాతీయ, సాంస్కృతిక ఏకీకరణ లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడవన్నారు. హిందీని ఒక భాషగా తానెప్పుడూ వ్యతిరేకించలేదని క్లారిటీ ఇచ్చారు పవన్. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 220 హిందీని అమలు చేయనప్పుడు.. దాని విధింపు గురించి తప్పుడు కథనాలను వ్యాప్తి చేయడం ఎందుకు అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఇలా చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం తప్ప మరొకటి కాదన్నారు.నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ప్రకారం.. విద్యార్థులు విదేశీ భాషతో పాటు ఏదైనా రెండు భారతీయ భాషలను(తమ మాతృభాషతో సహా) నేర్చుకునే సౌలభ్యాన్ని కలిగి ఉంటారన్నారు. హిందీ వద్దనుకుంటే.. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ, సంస్కృతం, గుజరాతీ, అస్సామీ, కాశ్మీరీ, ఒడియా, బెంగాలీ, పంజాబీ, సింధీ, బోడో, డోగ్రి, కొంకణి, మైథిలీ, మైతేయి, నేపాలీ, సంతాలి, ఉర్దూ లేదా మరే ఇతర భారతీయ భాషనైనా ఎంచుకోవచ్చున్నవారు. బహుళ-భాషా విధానం ఎంపికతో విద్యార్థులను ప్రోత్సహించడానికి, జాతీయ ఐక్యతను ప్రోత్సహించడానికి, భారతదేశం గొప్ప భాషా వైవిధ్యాన్ని కాపాడడానికి ఉపకరిస్తుందన్నారు. రాజకీయ ఎజెండాల కోసం నూతన విద్యా విధానాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం, పవన్ తన వైఖరిని మాం ్చుకున్నారని చెప్పడం సదరు వ్యక్తుల అవగాహనా రాహిత్యాన్ని ప్రతిబింబిస్తుందని విమర్శించారు. జనసేన పార్టీ ప్రతి భారతీయునికి భాషా పరమైన స్వేచ్ఛ, విద్యా ఎంపిక సూత్రానికి కట్టుబడి ఉందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## పవన్‌కు సిద్ధాంతాలు లేవు.. ఊసరవెల్లిలా మారుతున్నారు : అంబటి రాంబాబు ఘాటు వ్యాఖ్యలు

అమరావతి : జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఏ మాత్రం సిద్ధాంతాలు లేవని, ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తారో ఎవరికీ అర్థం కాదని , చివరికి ఆయనకు కూడా అర్థం కాదేమోనని వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు (ంఎజీబితి ఖీజీఎఎజీఎబీ) ఘాటు వ్యాఖ్యలు చేశారు. సమయనుకూలంగా ఊసరవెల్లిలా మారుతూ మభ్యపెడుతున్నాదని విమర్శించారు.వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిన్నటి జనసేన ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగం తీరుపై విమర్శలు చేశారు. రాష్ట్ర ప్రజానికానికి అండగా నిలబడుతామని హామీ ఇచ్చిన పవన్ గద్దె నెక్కిన తరువాత ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. టీడీపీ కోసమే జనసేన ఆవిర్భావం..నాలుగు దశాబ్దాల టీడీపీని నిలబెట్టింది జనసేన పార్టీ అని పవన్ అంగీకరించడం సముచితంగా ఉందన్నారు. టీడీపీని నిలబెట్టేందుకే జనసేన రాజకీయ పార్టీ పుట్టిందని అన్నారు. వైసీపీ మొదటి నుంచి కూడా చెబుతున్నది ఇదేనని స్పష్టం చేశారు. జనసేనను బీ టీం పార్టీగా చంద్రబాబు వదిలారని విమర్శించారు. చంద్రబాబు కుట్రలో భాగమే కాపులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి టీడీపీకి ఓట్లు మళ్లించేందుకు జనసేన పార్టీ ఏర్పాటని ఆరోపించారు. ఆ పార్టీని పరోక్షంగా నడుపుతున్నది చంద్రబాబేనని విమర్శించారు. గత ఎన్నికల్లో 175 సీట్లకు బదులు కేవలం 21 స్థానాల్లో మాత్రమే పోటీచేసి గెలిచిన జనసేనకు వందశాతం స్ట్రైక్‌రేట్ వచ్చిందని గొప్పలు చెప్పుకుంటుందని విమర్శించారు. గెలిచిన 21 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు టీడీపీ, వైసీపీ నుంచి టికెట్లు రాకపోవడంతో జనసేనలో చేరి గెలుపొందారని తెలిపారు.వందశాతం జనసేనకు చెందిన నాయకులెవ్వరూ కూడా గెలువలేదని విమర్శించారు. కూటమి ఇచ్చిన హామీల అమలు ఏమైందని ప్రశ్నించారు. రాజకీయంలోకి వచ్చి ఆరోగ్యం చెడగొట్టుకున్నానని చెప్పుకోవడం విచిత్రంగా ఉందని తెలిపారు. కుటుంబ రాజకీయాలు సరికాదని పేర్కొన్న పవన్ కల్యాణ్ ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎందుకు అవకాశమిచ్చారని ప్రశ్నించారు. గద్దె నెక్కి ఏం సాధించారని ఆరోపించారు.

## వెంకటపాలెంలో వైభవంగా శ్రీవారి కళ్యాణోత్సవం..




అమరావతి, మార్చి 15: వెంకటపాలెంలో శ్రీవారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతోంది. టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీనివాస కళ్యాణోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు సీఎం దంపతులు. అమరావతి పునర్నిర్మాణం విజయవంతంగా జరగాలంటూ శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తున్నారు. కళ్యాణ వేదిక వద్దకు ముఖ్యమంత్రి చంద్రబాబు సతీసమేతంగా విచ్చేశారు. వేద పండితుల నుంచి ఆశీస్సులు తీసుకున్నారు.రాజధానిలో ప్రతీ ఇంటికి కళ్యాణ ఆహ్వాన పత్రిక అందజేశారు. రాజధాని గ్రామాల ప్రజలు స్వామివారి కళ్యాణోత్సవానికి భారీగా తరలి వచ్చారు. శ్రీనివాస కళ్యాణానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. శ్రీనివాస కళ్యాణం భక్తులందరూ వీక్షించేలా అతిపెద్ద ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. 600 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేశారు. 5 డ్రోన్, 70 సీసీ కెమెరాలతో నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నారు. 2 వేల మంది శ్రీవారి సేవకులతో భక్తులకు సేవలు అందిస్తున్నారు. భక్తులకు శ్రీవారి లడ్డూ ప్రసాదంతో కూడిన కిట్‌ను టీటీడీ అధికారులు అందిస్తున్నారు.

## బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాం

### జాకీ పెట్టిలేసినా బీఆర్ఎస్ లేవదు : బండిసంజయ్

కరీంనగర్,మార్చి15: రాష్ట్రంలో పాలన అదుపు తప్పిదని.. కాంగ్రెస్‌కు పాలన చేతకావడం లేదని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. బీజేపీ నేత రాజాసింగ్ కామెంట్స్‌పై బండి సంజయ్ స్పందించారు. బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల మధ్య రహస్య సమావేశాలు జరిగి ఉండవచ్చని చెప్పారు. రాజాసింగ్ చేసిన కామెంట్లను తాను చూడలేదని బండి సంజయ్ అన్నారు. శనివారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీకి ఎవరితోనూ రహస్య ఎజెండాలు, సమావేశాలు ఉండవని బండి సంజయ్ స్పష్టం చేశారు.



ఆరు గ్యారంటీలు.. బీజేపీని అడిగే ఇచ్చారా అని ప్రశ్నించారు. పంటలు ఎండుతుంటే కాంగ్రెస్‌కు పట్టదా అని నిలదీశారు. బీఆర్ఎస్‌ను జాకీ పెట్టి లేపినా ఇక లేవదని విమర్శించారు. డిలీమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం జరగలేదని అన్నారు. ఒక వర్గం, ప్రాంతం కోసం కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని తేల్చిచెప్పారు. కేంద్రం ప్రకటన చేయకముందే ప్రతిపక్షాలు హడావుడి చేస్తున్నాయని అన్నారు. హైదరాబాద్ డ్రగ్స్‌కు అడ్డాగా మారిందని బండి సంజయ్ ఆరోపించారు.

# సంపాదకీయం

ఆదివారం 16-03-2025

## ఆర్థిక మాంద్యం దిశగా ప్రపంచం...

### 2022 తర్వాత అతిపెద్ద ఇంట్రాడే నష్టాలు రికార్డు

అమెరికాలో అసలేం జరుగుతోంది..? డొనాల్డ్ ట్రంప్ ప్రెసిడెంట్‌గా రెండోసారి పదివి చేపట్టిన తర్వాత ప్రపంచంలో పరిస్థితులన్నీ అల్లకల్లోలంగా మారాయి. ఇప్పుడు ఏకంగా అమెరికా ఆర్థిక వ్యవస్థే అతలాకుతలం అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ట్రంప్ దెబ్బకు ఇది వరకు ఎన్నడూ లేని విధంగా తాజాగా అమెరికన్ స్టాక్ మార్కెట్ భారీ పతనాన్ని చవిచూసింది. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే, అమెరికాలో మళ్లీ మాంద్యం రాబోతోందా అనే డౌట్లు వస్తున్నాయి. అమెరికా స్టాక్ మార్కెట్ క్రాష్ అయ్యింది. ఇటీవల ఎప్పుడూ లేనంతగా భారీ పతనాన్ని చవి చూసింది. అధిక అమ్మకాల ఒత్తిడితో అమెరికన్ మార్కెట్ టెన్షన్ పెంచింది. నాస్‌డాక్, ఎస్ అండ్ పీ దారుణంగా పడిపోగా? ఏకంగా నాలుగు ట్రిలియన్ డాలర్లు? అంటే, రూ.349 లక్షల కోట్ల మేరకు తుడిచిపెట్టుకుపోయింది. ఫ్రాన్స్, యూకే వంటి కొన్ని దేశాల జీడిపి కంటే ఇది ఎక్కువ మొత్తం. ఈ పరిణామంతో అగ్రరాజ్యంలో ఆర్థికమాంద్యం నెలకొందనే వాదనలు మళ్లీ ఊపందుకున్నాయి. అయితే, దీనింతటికీ కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తోన్న వాణిజ్య విధానాలే అని అభిప్రాయం ఉంది. మెక్సికో, కెనడా, చైనాలపై భారీగా సుంకాలు విధించడం వంటి చర్యలు స్టాక్ మార్కెట్ కుప్పకూలిపోవడానికి దారి తీశాయని అంటున్నారు. భారత్ సహా వివిధ దేశాలపై ట్రంప్ టారిఫ్ యుద్ధం తర్వాత ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో ట్రేడ్ వార్ మొదలవ్వగా? ఆర్థిక మాంద్యం ఏర్పడిందనే ఆందోళనలు ఇన్వెస్టర్లను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఫలితంగా భారీగా అమ్మకాలు కొనసాగాయి. ప్రధానంగా టెక్నాలజీ సెగ్మెంట్‌కు చెందిన షేర్లను ఇన్వెస్టర్లు అమ్ముకున్నారు. 2022 తర్వాత ఈ సెగ్మెంట్‌లో అతిపెద్ద ఇంట్రాడే నష్టాలు రికార్డు ఇదే. ఈక్విటీలు మాత్రమే కాకుండా? కార్పొరేట్ బాండ్స్, క్రిప్టోకరెన్సీ సహా ఇతర రంగాల్లో కూడా భారీ అమ్మకాల రోజంతా కొనసాగాయి.ఇక, భారత్ సహా కెనడా, మెక్సికో, చైనా వంటి అనేక దేశాలపై డొనాల్డ్ ట్రంప్ కొత్తగా టారిఫ్‌ను ప్రకటించడం మార్కెట్‌లో అనిశ్చితికి దారి తీసినట్టయింది. ఎస్ అండ్ పీ 2.7, నాస్‌డాక్ నాలుగు శాతం మేర క్షీణించింది. గత ఏడాది డిసెంబర్‌లో గరిష్ట స్థాయిలో అమెరికా షేర్ మార్కెట్ పతనం కాగా.. ఈ నాలుగు నెలల్లో దాన్ని మించిన స్థాయిలో పడిపోవడం చర్చనీయాంశమైంది. డౌ జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 890 పాయింట్లు పతనమైంది 41,911.71 వద్ద దాని ట్రేడింగ్ ముగిసింది. ఎస్ అండ్ పీ 155.64 పాయింట్లను నష్టపోయి.. 5,614.56 వద్ద ముగిసింది. ఈ ఏడాదిలో ఇదే అతిపెద్ద పతనం. ఈ క్రమంలో? నాస్‌డాక్ 727.90 పాయింట్ల మేర నష్టపోయింది. 17,468.32 వద్ద ట్రేడింగ్ ముగిసింది. ఇక, ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా షేర్లు కూడా 15 శాతానికి పైగా పడిపోయాయి. డిసెంబర్ 17 నుండి ఈ సంస్థ షేర్ వాల్యూ 50 శాతం ఆవిరయ్యింది. 2020 సెప్టెంబర్ తర్వాత అతిపెద్ద ఇంట్రాడే పతనం ఇదే. దీనితో, ఆర్థిక మాంద్యం భయంతో అమెరికా ట్రెజరీ దిగుమతులు భారీగా పడిపోయాయి. టాప్ టెక్ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఎన్విడియా, టెస్లా, మెటా, ఆల్ఫాబెట్ తీవ్రమైన అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోగా వాటి షేర్ల ధరలు 4% నుండి 11% మధ్య పడిపోయాయి. మైక్రోసాఫ్ట్, అమెజాన్ షేర్లు కూడా కుదేలయ్యాయి.అమెరికా మార్కెట్ల పతనం ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపించింది. ట్రంప్ ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యల తర్వాత పెట్టుబడిదారుల విశ్వాసం తగ్గింది. దీనితో అమెరికా ప్రభుత్వ బాండ్లకు డిమాండ్ తగ్గింది. సాధారణంగా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు అంచనాలతో పాటు కదిలే 2 సంవత్సరాల నోట్ దిగుబడి 10.4 బేసిస్ పాయింట్లు తగ్గి 3.898 శాతానికి చేరుకుంది. ఇది మార్చి 7న ఆలస్యంగా 4.002 శాతం నుండి, సెప్టెంబర్ తర్వాత అతిపెద్ద రోజువారీ తగ్గుదలకు దారి తీసింది. బెంచ్‌మార్క్ యూఎస్ 10-సంవత్సరాల నోట్ల దిగుబడి 9.3 బేసిస్ పాయింట్లు తగ్గి 4.225 శాతానికి చేరుకోగా? 30-సంవత్సరాల బాండ్ దిగుబడి 6.9 బేసిస్ పాయింట్లు తగ్గి 4.548 శాతానికి చేరుకుంది. ఇక, ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌లలో అనిశ్చితి ఒపెక్ + ఉత్పత్తిదారుల నుండి పెరుగుతున్న ఉత్పత్తితో పాటు పెట్టుబడిదారులను టెన్షన్ పెట్టగా? చమురు ధరలు కూడా పడిపోయాయి. అయితే, ఇరానియన్ చమురు ఎగుమతులపై ఆంక్షలు నష్టాలను పరిమితం చేశాయి. అలాగే, గత వారం చివర్లో అమెరికా ద్రవ్యోల్బణ డేటాపై ఆధారపడి? భౌగోళిక రాజకీయ అనిశ్చితి కారణంగా బంగారం ధరలు కూడా పడిపోయాయి. చివరికి, క్రిప్టోకరెన్సీ కూడా నవంబర్ తర్వాత కనిష్ట స్థాయిని తాకింది.అమెరికా ఫెడరల్ రిజర్వ్? మాంద్యాన్ని ఎదుర్కోవడం కోసం చాలా ప్రయత్నాలు చేస్తూ వస్తోంది. నాలుగు దశాబ్దాలలో అత్యంత తీవ్రమైన ద్రవ్యోల్బణాన్ని తగ్గించి, అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి మునిగిపోకుండా కాపాడారు. అయితే, ఇటీవలి ఆర్థిక నివేదికల ప్రకారం? దేశం ఇంకా మాంద్యం ప్రమాదం నుండి బయటపడలేదని హెచ్చరించాయి. నిజానికి, 2006లో హౌసింగ్ మార్కెట్ పతనం వంటి ఆర్థిక అసమతుల్యతల నుండి? 2020లో ప్రపంచ వ్యాపారాన్ని తీవ్రంగా దెబ్బతీసిన కరోనా మహమ్మారి వంటి ఆర్థిక షాక్ వరకు మాంద్యాలు అనేక విధాలుగా మొదలౌతాయి. అయితే, ఇప్పుడు అమెరికా ఎదుర్కుంటున్న మాంద్యం ఇంతకు మించింది. అనేక వ్యాపారాలు, వినియోగదారులు ఎదుర్కొంటున్న కఠినమైన ఆర్థిక పరిస్థితుల నుండి ఈ మాంద్యం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. గతేడాది ఫెడ్ వడ్డీ రేట్లను 23 సంవత్సరాల్లో అత్యధిక స్థాయికి పెంచడం ద్వారా? ఆస్తిని కొనుగోలు చేయడానికి రుణాలు కోరుకునే వాళ్లకి, లేదంటే, క్రెడిట్ కార్డ్ రుణాన్ని ఉన్న అమెరికన్లను మరింతగా ఇబ్బందులకు గురిచేస్తోంది.

# సన్నాఫ్ లీడర్స్... రాజకీయాలు

హైదరాబాద్, మార్చి 15, తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు ఒక విషయాన్ని మాత్రం స్పష్టం చేశాయి. పార్టీ అధినేతల మాట కన్నా వారి కుమారుల మాటే చెల్లుబాటు అయినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ నుంచి ముగ్గురిని ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎంపిక చేశారు. అలాగే తెలంగాణలోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికలోనూ అదే జరిగిందంటున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధినేత కేటీఆర్ మాటనెగ్గిందని చెబుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇద్దరు యువనేతలు ఇప్పుడు పార్టీలను శాసిస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వంలో కీలకంగానూ వ్యవహరించారు.ఇలా రెండు తెలుగు రాష్ట్రాల్లో లోకేశ్, కేటీఆర్ లు తండ్రుల నిర్ణయాలను కాకుండా తాము అనుకున్న వారికే ఎమ్మెల్సీ టిక్కెట్లు తెప్పించుకోవడంలో సక్సెస్ అయ్యారు.ఆంధ్రప్రదేశ్ లో మూడు ఎమ్మెల్సీ పోస్టులకు కాను తెలుగుదేశం పార్టీలో ముప్ఫయి మంది వరకూ పోటీ పడ్డారు. అందులో సీనియర్ నేతలున్నారు. గత ఎన్నికల్లో పార్టీ నిర్ణయాన్ని శిరసావహించి టిక్కెట్లు రాకపోయినా పార్టీ విజయం కోసం పనిచేసిన వారు కూడా ఉన్నారు. దేవినేని ఉమామహేశ్వరరావు, వర్మ, వంగవీటి రాధా ఇలా చెప్పుకుంటూ పోతే లిస్ట్ చాంతాడంత ఉంది. అయితే చివరకు ఎమ్మెల్సీగా నిన్న మొన్నటి వరకూ ఉన్న బీటీ నాయుడుకు తిరిగి పదవి రెన్యువల్ చేశారు. అయితే నెల్లూరు జిల్లాకు చెందిన బీద రవిచంద్ర, శ్రీకాకుళం జిల్లాకు చెందిన కావలి గ్రీష్మ పేర్లుతెరపైకి రావడం వెనక లోకేశ్ ఉన్నారని పార్టీలో చెబుతున్నారు. బీద రవిచంద్ర తొలినుంచి పార్టీకి మద్దతుదారుగా ఉండటం, లోకేశ్ కు సన్నిహితుడిగా ముద్రపడటం వంటివి బలమయ్యాయి. గ్రీష్మ కూడా మహానాడులో చేసిన ప్రసంగం కూడా ఆమెకు పదవి తెచ్చిపెట్టాయంటున్నారు. ఇక తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక విషయంలోనూ ఇదే జరిగిందంటున్నారు. పార్టీలో కేసీఆర్ నిర్ణయాలకు తిరుగుండదు. అయితే ఎమ్మెల్సీ ఎంపికలో కేటీఆర్ తన మాట చెల్లాల్సిందేనని పట్టుబట్టారని తెలిసింది. తమకున్న బలాన్ని బట్టి ఒకే ఒక స్థానం దక్కుతుంది. అయితే మహమూద్ అలి, సత్యవతి రాథోడ్ పేర్లను కేసీఆర్ పరిశీలించారు. రెండు సామాజికవర్గాలు బలమైనవి కావడంతో వారిలో ఒకరికి ఇవ్వాలని డిసైడ్ అయ్యారని తెలిసింది. ఈ విషయాన్ని బయటకు కూడా చెప్పారట. అయితే కేటీఆర్ మాత్రం తన సన్నిహితుడు దాసోజు శ్రావణ్ కు ఎమ్మెల్సీ టిక్కెట్ ఇవ్వాల్సిందేనని పట్టుబట్టి మరీ తెప్పించుకున్నారని తెలిసింది. దాసోజు శ్రావణ్ పేరును గతంలో గవర్నర్ తిరస్కరించడంతో ఆయనకు ఎమ్మెల్సీ పదవి దక్కలేదు. దీంతో శ్రావణ్ కు ఇవ్వాల్సిందేనని గట్టిగా కేటీఆర్ కూర్చుని మరీ తన సన్నిహితుడికి టిక్కెట్ తెప్పించుకోవడంలో సక్సెస్ అయ్యారు. ఇలా రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీల్లో తనయుల ప్రభావం ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో జరిగిందంటున్నారు.

# సమ్మర్ అంతా 'సన్ డే స్'



హైదరాబాద్, మార్చి 15, భాస్కరుడు బెంబేలెత్తిస్తున్నాడు?! బయటకొచ్చారా? మాడు పగిలిపోద్ది అంటూ డేంజర్ బెల్స్ మోగిస్తున్నాడు. కాదుకూడదని బయట అడుగుపెడితే? సుర్రు సుమ్మైపోద్దంటూ ఉదయం తొమ్మిది గంటల నుంచే చుక్కలు చూపిస్తున్నాడు. సాయంత్రమైనా భూమి సెగలు పొగలు కక్కుతూనే ఉంది. మే నెల వచ్చిందా? అని చూస్తే, క్యాలెండర్ మార్చి కూడా దాటలేదు. ఫిబ్రవరి నుంచి మొదటి నుంచే ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. ఇక ఈ నెల మొదటి వారం నుంచే వేడి పెరుగుతోంది. ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడే ఈ రేంజ్ లో ఎండలు ముదిరితే.. ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.తెలుగు రాష్ట్రాలు నిప్పుల గుండంగా మారిపోయాయి. తెలంగాణలో మార్చి నెలలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకుపైగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఆదిలాబాద్, కుమురంభీం, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో ఎండ తీవ్రతతోపాటు వడగాలుల ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. ఈ జిల్లాల్లో ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. శనివారం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో 39 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉంది.తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఎండలు ఠారేతిస్తున్నాయి. ముఖ్యంగా కేరళలో అతినీలలోహిత కిరణాలు తీవ్రత తీవ్రరూపం దాల్చాయి. వాతావరణ కాలుష్యం, ఓజోను పొరకు రంధ్రాలు తదితర కారణాలతో యూవీ ఇండెక్స్ 'అత్యంత ప్రమాదకర కేటగిరీ'లోకి చేరింది. దీంతో కేరళలోని పలు జిల్లాలో ఆ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఆ జిల్లాలో అతినీలలోహిత కిరణాలు అధికస్థాయిలో ఉన్నట్లు గుర్తించడంతో ఈ నిర్ణయం తీసుకుంది. పలు ప్రాంతాల్లో ఇది 11 పాయింట్లుగా నమోదైంది. '11' దాటితే అత్యంత ప్రమాదకర కేటగిరీలోకి చేరినట్లు లెక్క. యూవీ కిరణాల తీవ్రత పెరిగే కొద్దీ ఓజోన్ పొర మందం తగ్గుతుంది. మనుషుల్లో చర్మ సంబంధిత సమస్యలు, కళ్ల రుగ్మతలకు కారణమవుతాయి. చర్మ క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ప్రజలు అతినీలలోహిత కిరణాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు దీని ప్రభావం ఉంటుందని తెలిపింది. బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు, మత్స్యకారులు, వాహనదారులు, పర్యాటకులు, చర్మ, కంటి సంబంధిత సమస్యలతో బాధపడేవారు నేరుగా అతినీలలోహిత కిరణాల బారినపడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, బయటికి వెళ్లేటప్పుడు నూలు దుస్తులు, గొడుగులు, టోపీలు, కంటి అద్దాలు వంటివి ధరించాలని సూచించింది.

# రాములమ్మ దూకుడు షురూ...



హైదరాబాద్, మార్చి 15, రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు వుండరు. ప్రస్తుత రాజకీయాల్లో ఎవరు, ఎప్పుడు ఏ పార్టీ వైపు మారుతారో చెప్పడం కష్టమే. అలా ఉన్నాయి రాజకీయాలు కూడా. కేవలం తెలుగు రాష్ట్రాలకు మాత్రమే పరిమితం కాలేదు. దేశవ్యాప్తంగా ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. కాకపోతే తెలంగాణలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి.తెలంగాణ కాంగ్రెస్‌లో ఫైర్ బ్రాండ్ విజయశాంతి. దాదాపు 15 ఏళ్ల తర్వాత ఆమె పదవి అందుకున్నారు. అంతకుముందు టీఆర్ఎస్ తరపున మెదక్ నుంచి ఎంపీగా గెలుపొందారు. మారిన రాజకీయాల నేపథ్యంలో గత ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో అడుగుపెట్టారు. స్టార్ క్యాంపెయిన్‌గా చాలా నియోజకవర్గాలను తిరిగారు. ఎమ్మెల్యే కోటాలో ఆమెకు ఎమ్మెల్సీ సీటు ఇచ్చింది కాంగ్రెస్.రాములమ్మ సేవలు ఎమ్మెల్సీగా కాకుండా మరింత విస్తృతం చేయాలని పార్టీ పెద్దలు ఆలోచన చేస్తున్నారట. ఈ క్రమంలో విజయశాంతికి హైకమాండ్ కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు ఓ వార్త హంగామా చేస్తోంది. రేవంత్ కేబినెట్‌లో చోటు కల్పించబోతున్నట్టు తెలుస్తోంది. కేబినెట్‌లోకి తీసుకున్న తర్వాత ఆమెకి ఏ పదవి ఇస్తారనే దానిపై రకరకాలుగా ప్రచారం సాగుతోంది.రేవంత్ కేబినెట్‌లో దాదాపు ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఏడాదిగా వాటిని భర్తీ చేస్తారని ప్రచారం సాగింది. ఇప్పటివరకు పెండింగ్‌లో పడుతూ వస్తోంది. కేబినెట్ విస్తరణలో రాములమ్మతోపాటు మిగతా నేతలకు పదవులు ఇస్తారని అంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విజయశాంతికి మంత్రి పదవిని ఇవ్వడం ద్వారా పార్టీకి అడ్వాంటేజ్ అవుతుందని హైకమాండ్ లెక్కలు వేస్తోంది.ఏకగ్రీవంగా విజయశాంతి ఎన్నికైనట్టు ప్రకటించగానే గురువారం సాయంత్రం మీడియా ముందుకు వచ్చేశారు విజయశాంతి. బీజేపీతోపాటు బీఆర్ఎస్‌పై ఆమె తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీ ఏం చేసింది.. గతంలో కేసీఆర్ ఏమి చేశారు? మొత్తం గుట్టు విప్పి బయటపెట్టారు. ఈ రెండు పార్టీలకు తాను సేవలు అందించానని, సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే పార్టీ నుంచి బయటకు రావాల్సి వచ్చిందన్నారు. తాను ఎమ్మెల్సీ అయినందుకు ఎందుకు బాధపడుతున్నారో తనకు అర్థం కావడం లేదన్నారు.ప్రస్తుతం రాములమ్మ వ్యవహారశైలిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జాగ్రత్తగా గమనిస్తున్నారు. ఆమె మాట్లాడిన ప్రతీ మాటను గమనిస్తున్నారు. గతంలో జరిగిన విషయాలు ఆమె బయట పెట్టడంతో ప్రస్తుతానికి ఆ పార్టీ నేతలు నోరు మెదపలేదు. ఎందుకంటే గతంలో ఏం జరిగిందో ఇప్పుడున్న నేతల్లో కొంతమంది మాత్రమే తెలుసు.అసెంబ్లీ సమావేశాల తర్వాత పార్టీ నేతలతో సమావేశం కావాలని నిర్ణయించారట కేసీఆర్. దీనిపై ఆ పార్టీ నుంచి ఓ ఫీలర్ బయటకు వచ్చింది. విజయశాంతికి ఏ విధంగా చెక్ పెట్టాలని దానిపై వ్యూహ రచన చేస్తున్నారట. ఆమెని కంట్రోల్ చేయకుంటే పార్టీకి ఇబ్బందులు తప్పవని అంటున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ఏడాది సీఎం రేవంత్‌రెడ్డి దూకుడుగా వెళ్లారు. సెకండ్ ఇయర్ రాములమ్మ వంతు కానుంది. జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్నారు కారు పార్టీ నేతలు. ఈమెని ఎదుర్కోవడం అంత ఈజీ కాదన్న రీసౌండ్ కారు పార్టీలో అప్పుడే మొదలైపోయింది. మొత్తానికి రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో చూడాలి.

## భారీగా పెరిగిన భూముల రేట్లు

వరంగల్, మార్చి 15,వరంగల్ జిల్లా మామునూరులో విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విషయమై కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తన అధికారిక ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రకటించారు. మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, పౌర విమానయాన శాఖలు, అలాగే జీఎంఆర్ సంస్థ మధ్య ఎన్నో చర్చలు జరిగాయి. ముందుగా శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం నిర్మించకూడదని జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉన్నప్పటికీ.. కేంద్రం, రాష్ట్రం జీఎంఆర్ సంస్థను ఒప్పించి మామునూరులో విమానాశ్రయ నిర్మాణం చేపట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ నిర్ణయంతో పాటు.. మామునూరు నుంచి వర్దన్నపేట, ఐనవోలు మండలాల వరకు.. అలాగే కాజీపేట మండలంలోని ఉర్సుగుట్ట నుంచి భట్టుపల్లి ప్రాంతం వరకు రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు మరింత గణనీయంగా పెరిగాయి. ప్రభుత్వ గ్రీన్ సిగ్నల్, భూ సేకరణ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో భూముల ధరలు అనూహ్యంగా పెరిగాయి. ముఖ్యంగా.. మామునూరు ప్రధాన రహదారికి అనుసంధానమయ్యే ప్రాంతాల్లో భూముల ధరలు గజానికి రూ.10,000 నుంచి రూ.11,000 మధ్య ఉంటే, ప్రస్తుతం ఆ ధరలు గజానికి రూ.22,000 నుంచి రూ.25,000 దాకా పెరిగాయి. వరంగల్ నుంచి ఖమ్మం వెళ్లే ప్రాంతంలో ఎకరం భూమి దాదాపు రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల మధ్య పలుకుతుండటం గమనార్హం.మామునూరు విమానాశ్రయం నిర్మాణంతో పాటు.. ఈ ప్రాంతంలో భవిష్యత్‌లో భూసేకరణ కార్యక్రమాలు కూడా వ్యాపార ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అయితే.. గత మూడు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ కోసం నోటిఫికేషన్లు జారీ చేసి.. రూ.205 కోట్ల కేటాయింపులు చేసిన తర్వాత.. ఈ ప్రాంతం రియల్ ఎస్టేట్ మార్కెట్ మరింత వేగంగా అభివృద్ధి చెందినట్లు పలు రిపోర్టులు చెబుతున్నాయి.మామునూరు విమానాశ్రయ చరిత్రను మాట్లాడితే.. 1930లో నిజాం హయాంలో నిర్మించబడిన ఈ విమానాశ్రయం.. వివిధ కారణాలతో 1980లో మూతపడింది. నిజాం కాలంలో 1,875 ఎకరాలు కేటాయించిన ఈ భూములలో.. తాజాగా 253 ఎకరాలు అదనంగా అవసరమవుతుందని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ విమానాశ్రయ ఏర్పాటుతో, మామునూరు మరియు దాని పరిసర ప్రాంతాలలో కనెక్టివిటీ పెరగడం మాత్రమే కాకుండా, పెద్ద పరిశ్రమలు, వ్యాపార సంస్థలు ఈ ప్రాంతానికి రాగలవు. దాంతో.. ఇక్కడ సాంకేతిక, వాణిజ్య, ఆర్థిక రంగాల్లో భారీ మార్పులు రావడం ఖాయం. ఈ ప్రాజెక్టు పూర్తి అయిన తరువాత, మామునూరు ప్రాంతం ఆదాయాన్ని పెంచుకోవడం, ఆదాయ మార్గాలు విస్తరించడం, అలాగే రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రేరణ కాబోతుంది. ఇది కాకుండా.. భవిష్యత్‌లో పరిశ్రమలు, సాంకేతిక కేంద్రాలు, అలాగే ఎగుమతులు, దిగుమతులు కూడా పెరిగి.. ఇక్కడ వ్యాపార వాతావరణం మరింత పోటీగా మారనున్నాయి.

## సస్పెన్షన్ కు విరుగుడు మంత్రం...

### వ్యూహాల్లో గులాబీ నేతలు

హైదరాబాద్, మార్చి 15, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి.. స్పీకర్‌పై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు పెద్ద దుమారమే రేపాయి. చివరికి ఆయన సస్పెన్షన్‌కు దారి తీశాయి. ప్రజా సమస్యలపై గౌరవప్రదమైన చర్చ చేయాల్సిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. హద్దులు దాటి మాట్లాడారు. ముఖ్యంగా ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సర్వత్రా నిరసనలు వ్యకమయ్యాయి. కాంగ్రెస్ నేతలు ఆయన మాటలపై మండిపడ్డారు. స్పీకర్ స్థానానికి ఇచ్చే మర్యాద ఇదేనా అంటూ కడిగిపాడేశారు. మీడియాలో కూడా దీనిపై గట్టిగానే చర్చ జరిగింది. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌పై కవిత, కేటీఆర్, హరీష్ రావులు సచివాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనలు వ్యక్తం చేశారు. మొత్తం వ్యవహారాన్ని డైవర్ట్ చెయ్యాలని ప్రయత్నించారు. కానీ, అప్పటికే నష్టం జరిగిపోయింది.జగదీశ్ రెడ్డి తమ పార్టీ నేత కాబట్టి.. తప్పని పరిస్థితుల్లో మద్దతుగా నిలవాల్సి వచ్చిందని పార్టీ శ్రేణులు అంటున్నాయి. పైగా.. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ బాస్ కేసీఆర్ సైతం అసహనం వ్యక్తం చేశారని తెలిసింది. జగదీశ్ రెడ్డికి క్లాస్ పీకారని సమాచారం. ఇకపై నోరు జాగ్రత్త.. బేకారు మాటలు వద్దని హెచ్చరించారని తెలిసింది. కేవలం ఒక్క రోజు మాత్రమే సభకు హాజరైన కేసీఆర్.. మున్ముందు జరిగే సమావేశాలకు కూడా హాజరయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తప్పకుండా హాజరు కావాల్సి ఉంటుంది. ఇలాంటి సమయంలో ఒక సెషన్ మొత్తానికి జగదీష్ రెడ్డి సస్పెండ్ కావడమనేది బీఆర్ఎస్‌కు మింగుడు పడని విషయం.అసెంబ్లీ సమావేశాలకు ముందు కేసీఆర్ ప్రత్యేకంగా బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. అప్పుడే ఆయన ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో జగదీశ్ రెడ్డితో ఆ వ్యాఖ్యలు కేసీఆరే చేయించి ఉంటారని కాంగ్రెస్ నేతలు సందేహిస్తున్నారు. ఆయన వ్యాఖ్యల వివాదం అటు తిరిగి ఇటు తిరిగి కేసీఆర్‌కు తగలడంతో పార్టీ శ్రేణులు తలలు పట్టుకుంటున్నాయి. అందుకే, ఆయన సస్పెన్షన్ విషయంపై నిరసనలు ఆపేసినట్లు తెలుస్తోంది. పైగా హోలీ సందడిలో వారి నిరసనలు పట్టించుకొనేవారు కూడా ఎవరూ లేరని, అందుకే మళ్లీ అసెంబ్లీ సమావేశాల టైమ్‌లోనే నిరసనలు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం.అయితే బీఆర్ఎస్ దగ్గర ఉన్న మరో ఆప్షన్.. సస్పెన్షన్ అంశాన్ని రాజకీయం చెయ్యడం. దీనిపై వారు న్యాయస్థానాలను ఆశ్రయించే అవకాశం కూడా ఉందని తెలుస్తోంది. అలాగే సభలో మిగతా ఎమ్మెల్యేలతో కూడా అలాగే మాట్లాడించి సస్పెండ్ అయ్యేలా వ్యూహం రచిస్తుందా? లేదా అక్కడితో ఆ మ్యాటర్ వదిలేస్తుందా అనేది చూడాలి. అయితే, ఈ విషయాన్ని అక్కడితో వదిలేస్తే జగదీశ్ రెడ్డి తప్పు చేశారని బీఆర్ఎస్ అంగీకరించినట్లు అవుతుంది. ఈ నేపథ్యంలో ఆయన మాటల గురించి కాకుండా.. కేవలం సస్పెన్షన్ విషయాన్నే హైలెట్ చేస్తూ నిరసనలకు దిగే అవకాశం ఉంది. మరి దీనిపై కేసీఆర్ వ్యూహం ఏ విధంగా ఉంటుందో చూడాలి. సస్పెన్షన్‌పై నిరసన? లేదా సైలెన్సా అనేది చూడాల్సి ఉంది.

విజయ సారథి



## మరణాన్ని సైతం చిరునవ్వుతో స్వీకరించిన వ్యోమగామి కల్పన చావ్లా

-నేడు ఆమె జయంతి




1997 లో అంతరిక్ష యానం చేసిన కల్పనా చావ్లా అంతరిక్ష యానం చేసిన మొదటి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించారు. అప్పుడీమె 376 గంటల పాటు అంతరిక్షంలో గడిపారు. భూమి చుట్టూ 252 సార్లు పరిభ్రమించి 6.5 మిలియన్ మైళ్ళు అంతరిక్ష యానం చేశారు. కల్పన అంటే సంస్కృతం లో అర్ధం "ఊహ". ఈమెకి ఆకాశంలో విహరించాలనే అభిరుచి, విమాన చోదకంలో మార్గదర్శక పైలట్ మరియు వ్యాపారవేత్త అయిన జే.ఆర్.డి.టాటా నుంచి వచ్చింది. రెండవసారి అంతరిక్ష యానాన్ని చేసే అవకాశం కూడ ఆమెకు లభించింది. 2003, జనవరి 16 న ఎస్‌టిఎస్-17 కొలంబియా స్పేస్ షటిల్ లో 16 రోజుల అంతరిక్ష పరిశోధనకు అంతరిక్షంలోకి వెళ్లడానికి నిర్ణయం జరిగింది. 2003, జనవరి 16 న రెండోసారి అంతరిక్షం లోకి వెళ్ళే ముందు కల్పనా చావ్లా విలేకరులతో మాట్లాడారు. "భారతదేశంలో మొట్టమొదటి విమానాన్ని నడిపిన జె.ఆర్.డి.టాటా యే నాకు స్ఫూర్తి, అందుకనే ఏరోనాటిక్స్ ఇంజనీరింగ్ ను కెరీర్ గా తీసుకున్నా" అని చెప్పారు. భారత మహిళలకు మీరిచ్చే సందేశమేమిటని అడిగితే..... "ఏదో ఒకటి చేయండి, కానీ దాన్ని మీరు మనఃస్ఫూర్తిగా చేయాలనుకోవాలి. ఎందుకంటె ఏదైనా పనిని కేవలం ఒక లక్ష్యం కోసం చేయడం కాక,... దానిలో లీనమై అనుభవించాలి" అని చెప్పారు. కొలంబియా వ్యోమనౌక విపత్తు ఫిబ్రవరి 1, 2003 లో చనిపోయిన ఏడుగురి బృందం లో ఈమె కూడా ఒకరు. కల్పనా చావ్లా, భారత దేశం లో హర్యానా లోని కర్నాల్ అనే ఊరులో ఒక పంజాబీ కుటుంబం లో మార్చి17, 1962 లోపుట్టారు.తండ్రి బనారసీలాల్ చావ్లా .సోదరుడు సంజయ్ చావ్లా కమర్షియల్ పైలట్ కావాలని కలలు కనేవాడు. తన గదిలో విమానాల బొమ్మలుంచేవాడు. అవి కల్పనలో స్ఫూర్తిని రగిలించాయి.పంజాబ్ ఇంజరీరింగ్ కాలేజీ లో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చేశారు. 1982 లో ఈమె అమెరికా వెళ్లి అక్కడ "ఏరోస్పేస్ ఇంజనీరింగ్" లో మాస్టర్ అఫ్ సైన్సు డిగ్రీని, అర్లింగ్టన్ లో ఉన్న టెక్సాస్ విశ్వవిద్యాలయం నుంచి 1984 లో పొందారు.1986 లో, చావ్లా రెండవ మాస్టర్ అఫ్ సైన్సు డిగ్రీని మరియు ఏరోస్పేస్ ఇంజనీరింగ్ లో పిహెచ్ .డి ని బౌల్డర్ లో ఉన్న కోలోరాడో విశ్వవిద్యాలయం నుంచి పొందారు.ఆమె 1983 లో విమానయాన శిక్షకుడు మరియు విమాన చోదక శాస్త్ర రచయిత ఐన జీన్-పియర్ హారిసన్ ను వివాహం చేసుకున్నారు. చావ్లా పోయింతర్వాత పంజాబ్ ఇంజనీరింగ్ కాలేజీ లోని ఆడపిల్లల హాస్టల్ కు కల్పనా చావ్లా అని పేరు పెట్టారు. నాసా ఒక సూపర్ కంప్యూటర్ ని కల్పనా కి అంకిత మిచ్చింది.

## తెలంగాణలో డీ లిమిటేషన్ సెగలు

హైదరాబాద్, మార్చి 15, (న్యూస్ పల్స్)డీలిమిటేషన్‌పై దక్షిణాది జంగ్ సైరన్ మోగిస్తున్న వేళ.. తెలంగాణకు కూడా ఈ సెగలు తాకాయి. డీలిమిటేషన్ పై అఖిలపక్షం నిర్వహిస్తామని అధికార కాంగ్రెస్ అంటుంది. 22న స్టాలిన్ భేటీ కంటే ముందే తెలంగాణలో అఖిలపక్ష భేటీ ఉంటుందన్నారు సీఎం రేవంత్. కానీ.. మీటింగ్ ఎప్పుడు ఉంటుందో ప్రకటించలేదు. అయితే.. కాంగ్రెస్ నిర్వహించే అఖిలపక్ష భేటీకి తాము దూరంగా ఉంటామన్నాయి బీఆర్ఎస్, బీజేపీ. అంతేకాదు సర్కార్‌పైనే రివర్స్ ఎటాక్ చేస్తున్నాయి. తమిళ రాజకీయ ట్రాప్‌లో పడ్డారని విమర్శలు గుప్పిస్తున్నాయి.డీలిమిటేషన్ అనేది అసలు చర్చించే అంశమే కాదు.. అఖిలపక్షం పేరుతో అనవసర రాద్ధాంతం ఎందుకని ప్రశ్నిస్తోంది కమలం పార్టీ. 2026 తర్వాత పార్లమెంటులో మూడింట రెండొంతుల మెజారిటీతో రాజ్యాంగ సవరణ జరిగిన తర్వాత.. అన్ని పార్టీల ఏకాభిప్రాయంతోనే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని బీజేపీ చెప్తుంది. కేంద్రంపై డీఎంకే విష ప్రచారం చేస్తుంటే.. దానికి కాంగ్రెస్ జత అయ్యిందన్నారు బీజేపీ ఎంపీ లక్ష్మణ్.లేని అంశంపై అఖిలపక్ష సమావేశం ఎందుకు అని ప్రశ్నించారు ఎంపీ లక్ష్మణ్. ముందు ఆరు గ్యారంటీలపై అఖిలపక్ష సమావేశం పెట్టాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలపై అఖిలపక్షానికి బీఆర్ఎస్ కూడా డిమాండ్ చేయాలన్నారు లక్ష్మణ్.ఇటీవల కూడా కేంద్రం నుంచి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు రాబట్టడం కోసం అఖిలపక్షం నిర్వహించింది తెలంగాణ ప్రభుత్వం. కానీ.. రకరకాల రాజకీయ, రాజకీయేతర కారణాలు చూపుతూ రెండు ప్రధాన పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్ ఆల్ పార్టీ మీటింగ్‌కు డుమ్మా కొట్టాయి. ఇప్పుడు కూడా అఖిలపక్షానికి వెళ్లేది లేదని తెగేసి చెప్పాయి. మొన్నటి ఆల్ పార్టీ మీటింగ్‌కు మజ్లిస్ నుంచి అసదుద్దీన్ తప్పిస్తే.. విపక్ష ఎంపీ ఒక్కరు కూడా హాజరు కాలేదు. ఇప్పుడు డీలిమిటేషన్ పేరుతో.. మళ్లీ మరో అఖిలపక్షానికి రెడీ అయింది కాంగ్రెస్. మరి ఈ సమావేశానికి ఎవరు హాజరవుతారు, ఎప్పుడు నిర్వహిస్తారన్నది.. హాట్ టాపిక్‌గా మారింది.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక మరింత ఆలస్యం

హైదరాబాద్, మార్చి 15, (న్యూస్ పల్స్)బీజేపీ తెలంగాణ అధ్యక్షుని నియామకం మరింత ఆలస్యమయ్యే లా ఉంది. ముందుగా పార్టీ నేతలు పేర్కొన్న ప్రకారం ఈనెల రెండో వారంలోపు నియామకం చేపట్టాల్సి ఉంది. అయితే ఎవరిని నియమించాలనే అంశం అధిష్ఠానానికి తలనొప్పి వ్యవహారంగా మారిందని తెలుస్తోంది.గతంలో ఎప్పుడు లేనంత పోటీ నెలకొన్న నేపథ్యంలో అధ్యక్ష పదవికి పైర వీలు, ప్రయత్నాలు భారీగా పెరిగాయ ని తెలుస్తోంది. అందుకే ఎవరిని అధ్యక్షున్ని చేయాలనే అంశంపై పార్టీ పెద్ద లు సమాలోచనలు చేస్తున్నారని పార్టీ శ్రేణులు అంటున్నాయి. ఈ నెలాఖరులోపు కొత్త అధ్యక్షుడిని నియమిస్తా రని ప్రచారం కొనసాగుతోంది.ప్రస్తుతం తెలంగాణలో బీసీవాదంపైనే ప్రధానంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో అధ్యక్ష ఎన్నికపై పార్టీపెద్దలు ఆలోచనలో పడ్డారని అంటున్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో 8 సీట్లతో పెద్దగా సత్తా చాటలేకపోయిన బీజేపీ, పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం ఏకంగా 8 సీట్లు గెలుచుకొని ప్రధాన ప్రత్యర్థిగా కాంగ్రెస్‌కు సవాల్ విసిరింది.తాజాగా జరిగిన 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్సీని కూడా కోల్పోగా, బీజేపీ ఏకంగా రెండు సీట్లు సాధించి సత్తా చాటింది. ఇక బీఆర్ఎస్ కనీసం పోటీ కూడా చేయలేకపోయింది. గెలుపు గుర్రం లాంటి పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడి సీటు అంటే ఎంత పోటీ ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

# కోట్లు ఖర్చు పెడుతున్నా... జాడ ఏదీ

మహబూబ్ నగర్, మార్చి 15, శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ ప్రమాదంలో కార్మికుల జాడ తెలుసుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. మృతదేహాల కోసం రెస్క్యూ ఆపరేషన్ నేటికి 21వ రోజుకు చేరుకుంది. ఏడుగురు మృతదేహాలను వెతికేందుకు నిరంతరం శ్రమిస్తున్నా ఫలితం కనిపించడం లేదు. ప్రభుత్వం రోజుకు రెస్క్యూ ఆపరేషన్ కు వినియోగించే రోబోల కోసం నాలుగు కోట్ల రూపాయలు వ్యయం చేస్తుంది. కేరళ నుంచి కడావర్ డాగ్స్ ను తెప్పించడం నుంచి రోబోలను తెప్పించి అన్వేషణ చేస్తున్నారు. మట్టి, బురద తవ్వకాలకు ఆటంకంగా మారింది. సొరంగంలో రెండు రోబోలు పనిచేస్తున్నాయి. కడావర్ డాగ్స్ గుర్తించిన డీ2, డీ1 పాయింట్లమధ్య పన్నెండు మీటర్ల దూరం ఉందని సహాయక బృందాలుత ?లిపాయి. ఈ ప్రాంతంలోనే టీబీఎం మిషన్ కూలిపోయింది. పైకప్పు విరిగిపడింది. ఈ ప్రాంతంలోనే మృతదేహాలు ఉంటాయని కడావర్ డాగ్స్ గుర్తించడంతో అక్కడ తవ్వకాలు జరిపేందుకు నిరంతరం శ్రమిస్తున్నారు. టీబీఎం మిషన్ ను కట్ చేస్తున్నారు. ఆ శిథిలాలను తొలగించి బయటకు తీసుకు రావడం కూడా కష్టంగా మారడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది దీంతో పాటు కార్మికుల మృతదేహాలున్న చోట మాత్రం ప్రమాదకరమైన పరిస్థితులున్నాయని ఉన్నతాధికారులు చెబుతున్నారు. అక్కడకు వెళ్లాలంటే రిస్క్ తో కూడుకున్న వ్యవహారమని అంటున్నారు. అందుకే ఆచితూచి అడుగులు వేస్తున్నామని, అక్కడ హోలో స్పేస్ లో ఖాళీగా ఉన్న ప్రదేశంలోనే కార్మికుల మృతదేహాలున్నట్లు అంచనాకు వచ్చిన సహాయక బృందాలు అక్కడకు వెళ్లేందుకు రెండు రోబోలను ఉపయోగిస్తున్నాయి. షిఫ్ట్ లలో నిరంతరం పన్నెండు సహాయక బృందాలు పనిచేస్తున్నప్పటికీ ఫలితం




కనిపించకపోవడంతో తదుపరి చర్యలపై చర్చలు జరుపుతున్నారు.ప్రధానంగా.. కేరళ కెడావర్ డాగ్స్ గుర్తించిన డీ-1, డీ-2 ప్రాంతాల్లో తవ్వకాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే.. మాన్యువల్ డిగ్గింగ్‌కు బదులుగా ఆటానమస్ హైడ్రాలిక్ పవర్డు రోబోలను వాడుతున్నారు. ఈ రోబో మోడ్రన్ టెక్నాలజీతో టన్నెల్ లోపల డిగ్గింగ్ ప్రక్రియ నిర్వహించనుంది.డిగ్గింగ్ ప్రక్రియలో ఏర్పడే మట్టిని వేగంగా బయటకు తీయడానికి సహాయపడతాయి. గంటకు 620 క్యూబిక్ మీటర్ల బురదతో కూడిన మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా తరలించనున్నారు అధికారులు. ఈ అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోకు అనుసంధానంగా ప్రత్యేకమైన యంత్రాలను ఉపయోగిస్తున్నారు. 30 హార్స్ పవర్ సామర్థ్యం గల లిక్విడ్ రింగ్ వాక్యూమ్ పంపు, వాక్యూమ్ ట్యాంకుతో కూడిన మెషిన్‌లను కూడా టన్నెల్ లోపలికి పంపారు. ఈ యంత్రాలు మట్టిని త్వరగా తొలగించేందుకు ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. మరోవైపు.. సహాయక చర్యలకు అడ్డుగా నిలిచిన టీబీఎం వెనక భాగాన్ని గ్యాస్ కట్టర్లు, ప్లాస్మా కట్టర్లు, అల్ట్రా థర్మల్ కట్టర్లో కత్తిరించి ఎప్పటికప్పుడు ఆ భాగాన్ని లోకో ట్రైన్ ద్వారా బయటకు పంపుతున్నారు.ఇక.. ఫిబ్రవరి 22న టన్నెల్‌లో ప్రమాదం జరగ్గా 8 మంది చిక్కుకుపోయారు. 16వ రోజున టన్నల్ బోరింగ్ మిషన్ ఆపరేటర్ గురు ప్రీత్ సింగ్ మృతదేహాన్ని మాత్రమే వెలికి తీశారు. పార్థివ దేహాన్ని పంజాబ్లోని వారి కుటుంబ సభ్యులకు సైతం అప్పగించారు. మిగిలిన ఏడుగురి కోసం రెస్క్యూ ఆపరేషన్ కంటిన్యూ అవుతోంది. ఏడుగురి కార్మికుల జాడ కనిపెట్టేందుకు ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 12 రకాల సహాయక బృందాలు నిత్యం శ్రమిస్తూనే ఉన్నాయి.

## ప్రతిపక్ష పాత్ర పోషించే ఉద్దేశ్యం లేదా...

హైదరాబాద్, మార్చి 15, అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వాన్ని నిలదీస్తానని పార్టీ వర్గాలతో చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ అసెంబ్లీకి డుమ్మాకొట్టారు? రెండు సార్లు పవర్‌లో ఉన్నప్పుడు అసెంబ్లీలో విపక్షాలను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నించిన గులాబీ బాస్.. ఇప్పుడు ప్రతిపక్షనేత పాత్ర పోషించడానికి వెనకాడుతున్నారు .. గత బడ్జెట్ సమావేశాల్లో వ్యహరించినట్లు ఈ సారి కూడా గవర్నర్ ప్రసంగం రోజు హాజరు వేయించుకుని వెళ్లిపోయారు.. తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి.. బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్షనేత హోదాలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతారా? లేదా అని అందరూ ఆసక్తిగా ఎదురు చూశారు. ఇటీవల బీఆర్ఎస్ వర్గాల ముందు ఈ సారి అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతానని కేసీఆర్ ప్రకటించినట్లు ప్రచారం జరిగింది.. దానికి తగ్గట్లేఅసెంబ్లీ సమావేశాల ముందు రోజు కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు వచ్చారు..సుదీర్ఘ విరామం తర్వాత తెలంగాణ భవన్‌కు వచ్చిన కేసీఆర్?.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చర్చించారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై తనపార్టీ సభ్యులకు కేసీఆర్ దిశా నిర్ధేశం చేశారంట.దాంతో తెలంగాణ బడ్జెట్ సమావేశాలు స్టార్ట్ అయినప్పటి నుంచి కేసీఆర్‌పైనే అందరి దృష్టి పడింది. అనుకున్నట్లే సభకు హాజరైన గులాబీబాస్ గవర్నర్ ప్రసంగం రోజున సభలో కనిపించారు. ఆరు నెలల తర్వాత సభకు వచ్చిన కేసీఆర్ ?ప్రతిపక్ష నేత హోదాలో బీఏసీ సమావేశానికి హాజరుకాలేదు..రెండవరోజు బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం జరిగినా కేసీఆర్ డుమ్మా కొట్టడం చర్చనీయంశంగా మారింది. ఆ క్రమంలో సభా ప్రాంగణంలో ఎవరిని కదిపినా కేసీఆర్ అసెంబ్లీ హాజరుపైనే చర్చ నడుస్తుంది.గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగేటప్పుడు.. బీఆర్ఎస్ తరఫున కేసీఆర్ మాట్లాడతారని తొలుత ప్రచారం జరిగింది. అయితే ఆయన అసలు అసెంబ్లీకే హాజరుకాలేదు. కొత్త ప్రభుత్వం కొలువుదీరాక తొలి శాసనసభ సమావేశాలు జరిగినప్పుడు తుంటికి గాయం కారణంగా ఆస్పత్రిలో చేరిన కేసీఆర్ సభకు హాజరుకాలేదు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారానికి అసెంబ్లీకి వచ్చి వెళ్లిన ఆయన గత ఏడాది బడ్జెట్ సమావేశాల్లో కూడా ఒక్క రోజు హాజరు వేయించుకుని వెళ్లిపోయారు. ఆయన ఈ సారి బడ్జెట్ సమావేశాలకు హాజరుకానున్నారని పెద్దఎత్తున బీఆర్ఎస్ వర్గాలు ప్రచారం చేశాయి. కానీ సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజు గవర్నర్ ప్రసంగానికి హాజరై.. రెండోరోజు సభకు రాకుండా ఆయన ముఖం చాటేశారు. అయితే ఈనెల 19న బడ్జెట్ ప్రవేశ పెట్టే సందర్భంగా కేసీఆర్ సభకు వచ్చే అవకాశాలున్నాయని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. తమకు ఈ సారి అధికారం కట్టబట్టలేదనే కోపంతో కేసీఆర్ జనాలపై అలుగుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. గెలుపు ఓటములు సహజమని.. ఇప్పటి నుంచే ఆయన ప్రజా సమస్యలపై గళం విప్పితే.. జనం హర్షిస్తారని సూచిస్తున్నారు.ముఖ్యమంత్రి సహా మంత్రులు, ఎమ్మెల్యేలందరూ కేసీఆర్ ను అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని?డిమాండ్ చేస్తూనే ఉన్నారు. కేవలం అసెంబ్లీకి రాకుంటే స్పీకర్ చర్యలు తీసుకుంటారన్న భయంతో ఆరు నెలలకు ఒక సారి వచ్చి వెళ్లడం తప్ప .. ఆయనకు సభలో ప్రతిపక్ష నేత పాత్ర పోషించే ఉద్దేశం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆ క్రమంలో కేసీఆర్ ప్రతిపక్ష నేతగా జీతభత్యాలు పొందుతూ అసెంబ్లీకి రావడం లేదంటూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ , అసెంబ్లీ సెక్రటరీకి హస్తం పార్టీ నేతలు ఫిర్యాదు చేసే వరకు వచ్చింది పరిస్థితి. ఆయినా ఆయన తిరిగి అసెంబ్లీకి డుమ్మా కొట్టడం అటు పొలిటికల్ సర్కిల్స్‌తో పాటు పబ్లిక్‌లోనూ విమర్శలపాలవుతోంది.

## తెలంగాణ గీతాన్ని ఆంధ్రా మ్యూజిక్ డైరెక్టర్ తో రూపోందించారు

శాసనమండలి లో ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,మార్చి 15, జయహే జయహే తెలంగాణ గీతం పై ఆంధ్ర మ్యూజిక్ డైరెక్టర్ తో పాట రూపొందించడం ఎవరికి అర్థం కాని విషయం. మన దగ్గర మ్యూజిక్ డైరెక్టర్ లేనట్టు ఆంధ్రవారితో రూపొందించడం సోషల్ మీడియాలో అభ్యంతరం వ్యక్తం అవుతోందని ఎమ్మెల్సీ కవిత అలన్నారు. . తెలంగాణ తల్లిని ఉద్యమ సమయంలో వేలాదిగా పెట్టుకున్నము ఆ తెలంగాణ తల్లికి గెజిట్ లేదు , జీవో లేదని తెలంగాణ తల్లిని మాములు తల్లిని చేశారు. బతుకమ్మ , బోనం ఉంటేనే ఒక ప్రత్యేకత. ఎలాంటి ప్రత్యేకతలు లేకుండా చేశారు మెజార్టీ ప్రజలు ఒప్పుకోవడం లేదు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని జైలు గోడలు మీద రాసిన గొప్ప కవి స్వతంత్ర



సమరయోధులు. దాశరతి శతజయంతి ప్రభుత్వం నిర్వహించాలి. 2కోట్ల 64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది అన్నారు ఇది ఖచ్చితంగా కాళేశ్వరం ప్రాజెక్టు, బీఆర్ఎస్ పాలన వల్లనే జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని విస్మరిస్తున్నది. కాళేశ్వరం ద్వారా ప్రతి చెరువును నింపినం. 20 వేల కోట్ల రుణమాఫీ చేసాం అన్నారు ఎన్నికల ముందు ప్రతి రైతుకు 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు. ఇప్పటికి అప్పు తీరక సంపూర్ణ రుణమాఫీ జరగక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. 500 బోనస్ ఇచ్చామని అన్నారు ఎక్కడికి పోయిన ప్రతి రైతు బోనస్ మీద మాట్లాడాలని నా దృష్టికి తెస్తున్నారు. నాగార్జున సాగర్ ఎందుకు స్వాధీనం చేసుకోలేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. పెట్టుబడులపై శ్వేత పత్రం రిలీజ్ చేయాలి. ఎల్ఆర్ఎస్ కట్టవద్దని చెప్పి ఇప్పుడు ఎల్ఆర్ఎస్ కట్టమని చెబుతున్నారు మరోవైపు హైడ్రా తో విధ్వంసం చేస్తున్నారు.. బడ్జెట్ సమావేశాలు సమయం పెంచాలి. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో పాల్గొనలేదు కావున తెలంగాణ ప్రజల మనోభావాలను అనుగుణంగా నడ్చుకోవడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మైనార్టీ లకు మంత్రులు ఉండేవారు ఈ క్యాబినేట్ లో ఎవరు లేకపోవడం బాధాకరమని అన్నారు.

## భద్రాద్రి అధ్యయనోత్సవాలకు ఏర్పాట్లు



ఖమ్మం, మార్చి 15, దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం బ్రహ్మో?త్సవాలకు సిద్ధమవుతోంది. ఈ నెల 30 నుంచి ఏప్రిల్ 12 వరకు శ్రీరామ నవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ మేరకు ఉత్సవాల వివరాలను ఆలయ ఈవో రమాదేవి విడుదల చేశారు. ఈ నెల 30న ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణం, అంకురార్పణ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అదేరోజు కల్పవృక్ష వాహనంలో స్వామివారికి ప్రత్యేక సేవ నిర్వహిస్తారు.మార్చి 31న తిరువీధి సేవ, ఏప్రిల్ 1న కూడా తిరువీధి సేవ కొనసాగిస్తామన్నారు. ఏప్రిల్ 2న గరుడ పటలేఖనం, 3న గరుడాధివాసం, 4న అగ్నిప్రతిష్ఠ, భేరీపూజ, దేవతాహ్వానం, హనుమంత వాహన సేవ ఉంటుందని ఈవో రమాదేవి చెప్పారు. 5న ఎదుర్కోలు వేడుక నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. ఏప్రిల్ 6న శ్రీరామనవమి సందర్భంగా మిథిలా మండపంలో కన్నుల పండువగా సీతారామ కల్యాణం ఉంటుందని అన్నారు. అదే రోజున భక్తులు శ్రీరామ దీక్షలు తీసుకుంటారన్నారు. ఇక కల్యాణం మరుసటి రోజు అంటే 7న మహా పట్టాభిషేకం, రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 8న సదస్యం, 9న తెప్పోత్సవం, చోరోత్సవం, 10న ఊంజల్ సేవ, 11న వసంతోత్సవం, 12న చక్రతీర్థం, పుష్పయాగంతో రామయ్య బ్రహ్మోత్సవాలకు పూర్ణాహుతి పలుకనున్నట్లు ఈవో రమాదేవి వెల్లడించారు.రామయ్య బ్రహ్మో?త్సవాల నేపథ్యంలో మార్చి నెల 30 నుంచి ఏప్రిల్ 12 వరకు నిత్య కల్యాణాలు ఉండవని ఈవో రమాదేవి ప్రకటించారు. మార్చి 30 నుంచి వచ్చే నెల 21 వరకు స్వామివారికి పవళింపు సేవలు కూడా ఉండవన్నారు. మే 3న భక్తులు శ్రీరామ దీక్షలను విరమిస్తారని చెప్పారు. అదే రోజున రథోత్సవం నిర్వహించున్నట్లు తెలిపారు. మే 4న సీతారామ పట్టాభిషేకం ఉంటుందని.. బ్రహ్మోత్సవాల తరుణంలో సంధ్యా హారతి వేడుక కూడా ఉండదన్నారు. ప్రతి రోజు తిరువీధి సేవలు ఉంటాయని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఆలయ పరిసరాల్లో 3.78 లక్షల ఎస్ఎఫ్‌టీ సామర్థ్యంతో తాత్కాలిక వసతి కల్పించనున్నట్లు తెలిపారు. ఏడు చోట్ల 60 తలంబ్రాల కౌంటర్లు, 5 చోట్ల 19 ప్రసాదాల కౌంటర్లను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. 2 వేల మంది పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ ఈవో వెల్లడించారు.

## గోదావరి తల్లి గోసపై ఈనెల 17 నుంచి 23వరకు 180కిలో మీటర్ల పాదయాత్ర..

పెద్దపల్లి, మార్చి 15: గోదావరి తల్లి గోసపై ఈనెల 17 నుంచి 23 వరకు 180 కిలో మీటర్ల పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ వెల్లడించారు. శనివారం పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్లో ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు.బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో 17న ఉదయం గోదావరిఖని నుంచి ఎర్రవెల్లికి వెళ్లి కేసీఆర్‌ను కలిసి తెలంగాణ ఉద్యమ సమయంలో ఎండిన గోదావరితో రైతన్నల కన్నీళ్లను, కష్టాలను చూసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరంతో కన్నీళ్లను తుడిచారన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్‌పై అక్కసుతో కాళేశ్వరం కూలిందని ఈ ప్రాంతాన్ని ఎండబెడుతున్నానన్నారు.దేశంలోనే ఎక్కడా నిర్మించని విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన మహా నేత కేసీఆర్ అన్నారు. తెలంగాణకు జీవధార కాళేశ్వరం ప్రాజెక్టు అని కాళేశ్వరం ద్వారా తెలంగాణలో సాగు పెరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరంలో నీళ్ళను కిందకు వదిలిందని నిండు కుండలా ఉన్న గోదావరిని ఎండబెట్టి ప్రజలకు కష్టాలపాలు చేస్తున్నదని విమర్శించారు. చేయడానికే కాళేశ్వరం నీళ్ళు కిందకు వదిలారన్నారు.

# విజయసాయిరెడ్డి భవిష్యత్ పక్కా ప్లాన్...



విజయవాడ, మార్చి 15, వైసీపీలో పడిన అవమానాలకు ప్రతీకారం తీర్చుకునేందుకు మాజీ ఎంపీ సాయిరెడ్డి తహతహలాడుతున్నట్టు తెలుస్తోంది. నాలుగున్నరేళ్లుగా తనలో దాచుకున్న అసంతృప్తి, ఆ పార్టీ అధ్యక్షుడితో ట పడిన అవమానాలకు బదులు తీర్చుకునే క్రమంలోనే తాజా రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నట్టు తెలుస్తోంది.సాయిరెడ్డి ప్రదర్శిస్తున్న దూకుడు వెనుక జగన్ ప్రత్యర్థుల అండదండలు ఉన్నాయనే అనుమానం వైసీపీలో ఉంది. సాయిరెడ్డి డైరెక్ట్ అటాక్ నేపథ్యంలో మున్ముందుజరిగే పరిణమాలపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.చార్టర్డ్ అకౌంటెంట్‌గా కెరీర్ ప్రారంభించిన విజయ సాయిరెడ్డి... వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ క్రమంలో జగన్‌తో పాటు కేసులు, జైలు జీవితాన్ని కూడా అనుభవించారు. వైసీపీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీలో జగన్ తర్వాత స్థానం తనదేనని భావించారు.వైసీపీలో సాయిరెడ్డి అంతులేని అధికారాన్ని, హోదాను అనుభవించారు. ఎంత వేగంగా వైసీపీలో ఎదిగారో అంతే వేగంగా వైసీపీలో ఆయన ప్రభావాన్ని కోల్పోయారు. వైసీపీలో జగన్ స్థానాన్ని కుదిస్తూ చివరకు పార్టీని వీడే వరకు పరిణామాలు నడిచాయి. ఈ క్రమంలో ఎవరి వాదన కరెక్ట్ అనే దానిపై కూడా భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. పదవి, అధికారం అనుభవించి తన దారి తాను చూసుకున్నారనే విమర్శలతో పాటు ఆత్మాభిమానం కోసం వెళ్లిపోయారనే వాదన కూడా ఉంది.2024 ఓటమికి ముందు జరిగిన పరిణామాలతో మనస్తాపం చెందిన సాయిరెడ్డి అదను కోసం ఎదురు చూసినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో స్వీయ రాజకీయ భవిష్యత్తు కోసం జాగ్రత్త పడినట్టు తెలుస్తోంది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో జగన్‌కు ఎదురు తిరిగితే జరిగే పరిణామాలను ఊహించే ఆయన తన టైమ్ కోసం ఎదురు చూసినట్టు సన్నిహితులు చెబుతున్నారు. ఈ క్రమంలో గత జూన్‌లో వైసీపీ ఓటమి తర్వాత సాయిరెడ్డి తన దారి తాను చూసుకోవడం ప్రారంభించారు.వైసీపీలో రెండు సార్లు రాజ్యసభకు అవకాశం కల్పించినా ఆ పార్టీలో కొనసాగడం అనవసరం అనే భావనకు రావడం వెనుక చాలా కారణాలు ఉన్నట్టు సాయిరెడ్డి సన్నిహతులు చెబుతున్నారు. వైసీపీ అధికారంలో ఉండగా కీలక విషయాలపై సాయిరెడ్డి ప్రమేయాన్ని, ప్రాధాన్యతను తగ్గించడం, అధికారుల ఎదుట చులకన చేయడం, సాయిరెడ్డి బాధ్యతలు చెవిరెడ్డి నిర్వహిస్తారని ఐఏఎస్ అధికారులకు నేరుగా స్పష్టం చేయడం వంటి అంశాలతో జగన్‌తో దూరం పెరిగినట్టు తెలుస్తోంది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు వెలుగులోకి వచ్చిన ఢిల్లీ లిక్కర్ స్కామ్, సౌత్ గ్రూప్ పరిణామాలతో జగన్ – సాయిరెడ్డి మధ్య దూరం మరింత పెరిగినట్టు తెలుస్తోంది. సౌత్ గ్రూప్ వ్యవహారంలో సాయిరెడ్డి సమీప బంధువు శరత్ చంద్రారెడ్డి అరెస్ట్ కావడం వైసీపీ అధినేత జగన్‌ను చికాకు పెట్టినట్టు తెలుస్తోంది. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కామ్ వ్యవహారంలో జరిగిన పరిణామాలతో సాయిరెడ్డి ప్రమేయం ఉందంటూ జరిగిన ప్రచారం ఆయన్ని మనస్తాపానికి గురి చేసిందనే వాదన కూడా ఉంది. ఈ క్రమంలో ఇటీవల రాజ్ కసిరెడ్డి పేరును నేరుగా సాయిరెడ్డి బయటపెట్టారు. ఈ మొత్తం పరిణామాలు ఆర్థిక లావాదేవీలతో ముడిపడినవి కావడంతో సాయిరెడ్డి–జగన్ మధ్య విభేదాలు తీవ్రమైనట్టు తెలుస్తోంది.నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్టీని వీడటం వెనుక సాయిరెడ్డి ప్రోత్సాహం ఉందంటూ ఆయన వ్యతిరేక వర్గం తాడేపల్లిలో విస్తృతంగా ప్రచారం చేసింది. సాయిరెడ్డి లోక్‌సభకు వెళితే ఆ స్థానంలో మరొకర్ని నియమించుకోవచ్చని భావించారు. నిజానికి సాయిరెడ్డికి లోక్‌సభకు వెళ్లడం ఇష్టం లేదు. రెండు విడతల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి దగ్గర కావడానికి ఆయన రాజ్యసభ పదవి ఉపయోగపడింది. రాజ్యసభలో బీజేపీకి తగినంత బలం లేకపోవడం కూడా ఇందుకు కారణమైంది. బలవంతంగా లోక్‌సభకు పంపే ప్రయత్నాలు చేయడంతో వైసీపీని వీడాలనే భావన బలపడినట్టు తెలుస్తోంది.సాయిరెడ్డి ధిక్కార స్వరం వెనుక పూర్తి స్థాయి రాజకీయ అండదండలు ఆశీస్సులు ఉన్నట్టు తెలుస్తోంది. ఆయన రాజకీయ భవిష్యత్తుకు ఢిల్లీ స్థాయిలో భరోసా లభించిన తర్వాతే ఆయన స్వరంలో మార్పు వచ్చినట్టు తెలుస్తోంది. వైసీపీని వీడాలని నిర్ణయించుకున్న తర్వాత కేంద్రంలోని బీజేపీ పెద్దలతో సంప్రదింపులు కూడా జరిపినట్టు ప్రచారం జరుగుతోంది. ఏపీలో ఎన్డీఏ కూటమి ఏర్పడటంతో సాయిరెడ్డి చేరికు చిక్కులు ఏర్పడినట్టు తెలుస్తోందిఈ క్రమంలోనే కాకినాడ సీ పోర్ట్ వ్యవహారంలో సాయిరెడ్డిపై కేసు నమోదైంది. తన పేరును ఇరికించడం వెనుక కుట్ర ఉందని సాయిరెడ్డి అనుమానిస్తున్నారు. దీంతో నేరుగా జగన్ సోదరుడు విక్రాంత్ రెడ్డి పేరును తెరపైకి తెచ్చారు. వైవీ సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్ రెడ్డి పేరుతో పాటు లిక్కర్ స్కామ్‌లో రాజ్ కసిరెడ్డి పేరును కూడా ప్రస్తావించారు. ఇదంతా యాధృచ్ఛికంగా జరిగింది కాకపోవచ్చనే సందేహాలు ఉన్నాయి.సాయిరెడ్డి నేరుగా కొన్ని పేర్లను ప్రస్తావించడం భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు సంకేతాలనే అనుమానాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే ఆయనకు గవర్నర్ పదవి గ్యారంటీ అనే ప్రచారం ఢిల్లీలో జరుగుతోంది. ఇటీవల ఉపరాష్ట్ర పతి హైదరాబాద్ పర్యటనకు వచ్చినపుడు సాయిరెడ్డి అక్కడ ప్రత్యక్షం అయ్యారు. రాజకీయాల నుంచి తప్పుకుంటు న్నట్టు ప్రకటించినా నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గానే ఉంటున్నారు.అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డిపై విమర్శలు చేయడం ద్వారా సాయిరెడ్డి ఆ పార్టీ ముద్ర నుంచి బయటపడే ప్రయత్నాలు చేస్తున్నారనే వాదన కూడా ఉంది. ఆయన ఏ పార్టీలో చేరాలన్నా మొదట వైసీపీ ముద్ర నుంచి వదిలించుకోవాలనే కండిషన్‌తోనే తాజా పరిణామాలు జరుగుతున్నట్టు సమాచారం. తన తర్వాత తన కుటుంబ సభ్యులకు పొలిటికల్ కెరీర్ అందించే క్రమంలోనే సాయిరెడ్డి వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారనే ప్రచారం ఉంది.

# ఏపీలో ఫేక్ పెన్షన్ల గుట్టు

నెల్లూరు, మార్చి 15, ఏపీలో ఫేక్ పెన్షన్ల గుట్టు వీడుతోంది. గత కొన్ని నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల పెన్షన్ల తనిఖీలు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వికలాంగులకు వైకల్యాన్ని బట్టి గరిష్టంగా రూ.15వేల వరకు పెన్షన్లు చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో నకిలీ పత్రాలతో పెన్షన్లు పొందుతున్నారనే అభియోగాలపై ఆరోపణలు రావడంతో వికలాంగుల పెన్షన్లను తనిఖీ చేపట్టారు. ఇప్పటి వరకు పూర్తైన తనిఖీల్లో వేల సంఖ్యలో అక్రమార్కులు బయట పడ్డారు.వైకల్యం లేకున్నా అడ్డదారిలో ధృవీకరణ పత్రాలను సంపాదించి పెన్షన్లు పొందుతున్న వారి గుట్టు రట్టవుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన తనిఖీలలో వేలాదిమంది అక్రమార్కులు పొందుతున్నట్టు గుర్తించారు. రూ.6వేలు, రూ.15వేల పెన్షన్లు పొందే వారిలో అనర్హులను గుర్తించి వారి పెన్షన్లను తొలగించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.రాష్ట్రంలో రూ.15వేల పెన్షన్లు పొందుతున్న 25వేల మందిలో 19వేల మందిని ఇప్పటికే సమగ్రంగా తనిఖీ చేశారు. వాటిలో ఉన్న వివరాల ఆధారంగా 3వేల మందికి రూ.15వేల పెన్షన్లకు అనర్హులుగా గుర్తించారు. ప్రకాశం జిల్లాలో స్వల్ప వైకల్యం ఉన్న 300మందికి రూ.15వేల పెన్షన్లు చెల్లిస్తున్నారు. 19వేలమందిలో దాదాపు 10వేల మందికి రూ.6వేల పెన్షన్ పొందడానికి మాత్రమే వైకల్యాన్ని గుర్తించారు. గరిష్ట పెన్షన్ పొందుతున్న వారిలో ఇప్పటికే 24వేల మందికి వైద్య పరీక్షలు పూర్తి చేశారు.మరోవైపు రాష్ట్రంలో 7.96లక్షల మంది ప్రస్తుతం రూ.6వేల పెన్షన్ పొందుతున్నారు. వీరిలో2లక్షల మందికి వైద్య పరీక్షలు పూర్తి చేసి లక్షన్నర మంది సమాచారాన్ని ఆన్‌లైన్ చేశారు. వారిలో స్వల్ప వైకల్యం, వైకల్యం లేకున్నా 40వేల మంది పెన్షన్లు పొందుతున్నట్టు గుర్తించారు.రాష్ట్రంలో గత ఐదేళ్లలో వృద్ధాప్య, వితంతు పెన్షన్లతో వికలాంగుల పెన్షన్లలో భారీ ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నాయి. వృద్ధాప్య పెన్షన్ రూ.4వేల చెల్లిస్తుండగా దివ్యాంగులకు సగటున దివ్యాంగులకు గరిష్టంగా రూ.15వేలు చెల్లిస్తుండటంతో పెద్ద ఎత్తున అనర్హులను పెన్షన్లలో చేర్చారు. పెన్షన్ల కోసం కూటమి ప్రభుత్వం ప్రతి నెల రూ.3వేల కోట్లను ఖర్చు చేస్తోంది.మరోవైపు ఏపీలో ప్రతి నెలల దాదాపు 63లక్షల మందికి రకరకాల పెన్షన్లను చెల్లిస్తున్నారు. రాష్ట్రంలోని మొత్తం కుటుంబాల్లో 90శాతం మందికి తెల్ల రేషన్ కార్డులను మంజూరు చేశారు. రైస్ కార్డుల ప్రతిపాదికన ప్రతి కుటుంబంలో వృద్ధాప్య, వితంతు పెన్షన్లను మంజూరు చేశారు. ఈ క్రమంలో అడ్డదారిలో పెన్షన్లను దక్కించుకున్న వారి సంఖ్య లక్షల్లో ఉంది. రాజకీయ సిఫార్సులు, సిబ్బంది అవినీతితో అర్హత లేకున్నా పెన్షన్లను ఎడాపెడా ఇచ్చేశారు. అనర్హులను గుర్తించే విషయంలో రాజకీయ విమర్శలకు ప్రభుత్వం వెనుకంజ వేస్తోంది.

# అందరిని దూరం చేసుకుంటున్నారే...

ఒంగోలు, మార్చి 15 , వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు దగ్గర వాళ్లంతా దూరమవుతున్నారు. నా అనే వాళ్లు ఎవరూ ఆయన వద్ద ఉండకుండా పోతున్నారు. అయిన వాళ్లే శత్రువులుగా మారుతున్నారు. జగన్ కు అధికార పక్షం కంటే ఇప్పుడు స్వపక్షమే పెద్ద ఇబ్బందిగా మారింది. అసలు ఎందుకీ పరిస్థితి? జగన్ లో లోపమా? లేక పక్కన ఉన్న వాళ్లు పక్కదోవ పట్టిస్తున్నారా? ఐఏఎస్ లు కావచ్చు.. సొంత మనుషులు కావచ్చు. ఎవరైనా చెప్పిన మాటలను విని తనను కష్టకాలంలో ఆదుకున్న వారిని దూరం చేసుకుంటే ఎవరికి నష్టమన్నది జగన్ ఆలోచిస్తున్నారా? లేదా? అని అనిపిస్తుంది. ఎందుకంటే 2019 ఎన్నికల తర్వాత నుంచే ఈ రకమైన పరిస్థితిని జగన్ ఎదుర్కొంటున్నారు. సాధారణంగా రాజకీయ నేతలు కుటుంబ సభ్యులపై ఆధారపడతారు. అందరినీ కలుపుకుని వెళ్లాలని ప్రయత్నిస్తారు. వారికి పదవులు ఇచ్చో.. మరొక రూపంలోసాయం అందించో.. తనకు వ్యతిరేకంగా మారకుండా చేసుకుంటారు. చంద్రబాబు నాయుడును చూసైనా నేర్చుకోకపోతే ఎట్లా? ఎన్టీఆర్ ను దించేసి పార్టీని చేతుల్లోకి తీసుకున్నప్పటికీ నందమూరి కుటుంబాన్ని ఆయన దూరం చేసుకోలేదు. ఒక్క దగ్గుబాటి కుటుంబంతో మాత్రమే నిన్నటి వరకూ కొంత పొరపచ్చాలుండేవి. అవి కూడా మొన్నటితో మాసిపోయాయి. ఎన్టీఆర్ వారసులెవరు తన రాజకీయాలలకు అడ్డుపడకుండా వారిని చూసుకోగలిగారు. ఇక తన సొంత కుటుంబంలో కూడా చంద్రబాబు ఎప్పుడూ విభేదాలు పెట్టుకోలేదు. చంద్రబాబు నాయుడు సోదరుడు రామ్మూర్తి నాయుడు కొంతకాలం విభేదించినా తర్వాత మళ్లీ అన్న పంచన చేరిపోయారు.కానీ జగన్ అధికారంలోకి రాగానే చెల్లి వైఎస్ షర్మిలను దూరం చేసుకున్నారు. తర్వాత తల్లికి దూరమయ్యారు. చివరకు చెల్లి, తల్లిపైన న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక అధికారం కోల్పోయిన తర్వాత తన దగ్గర బంధువు అయిన బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా పార్టీని వీడి వెళ్లారు. జగన్ వైఖరి నచ్చకే ఆయన పార్టీని వదిలి తన ప్రత్యర్థి పంచన చేరారు. ఇక తాజాగా విజయసాయిరెడ్డి కూడా దూరమయ్యారు. విజయసాయిరెడ్డి బంధువు కాకపోయిన దగ్గర బంధువు కింద లెక్కే. ఎందుకంటే వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచి ఆయన కుటుంబానికి ఆడిటర్ గా ఉన్న విజయసాయిరెడ్డి తర్వాత క్రమంగా రాజకీయాల్లోకి వచ్చారు. ఆయనకు తగిన గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత జగన్ పైనే ఉంది. విజయసాయిరెడ్డి ఏదైనా పొరపాటు చేసినా పిలిచి మందలించే స్వేచ్ఛ కూడా జగన్ కు ఉంది. కానీ ఆ రెండూ కాదని సాయిరెడ్డి తనంతట తానే దూరమయ్యేలా జగన్ చేసుకున్నారంటే జగన్ కు బంధువుల పొడగిట్టదన్న విషయం స్పష్టంగా అర్థమవుతుంది. జనంలోకి కూడా ఈ ఘటనలు తప్పుడు ప్రచారానికి వెళతాయి. జనం కూడా అదినమ్మి జగన్ కు వ్యతిరేకమయ్యే అవకాశముంది. అదే సమయంలో దగ్గర బంధువులే దూరమయి ఆరోపణలు చేస్తుంటే చూసే వారికి నిజం అనిపించక మానదు. జగన్ ది స్వయంకృతాపరాధమేననిచెప్పాలి. ఇందులో ఎవరి తప్పిదం లేదు

# ఖజానా నిల్? బిల్లులు ఫుల్?

విజయవాడ, మార్చి 15,ఆంధ్రప్రదేశ్‌లో కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు వ్యవహారంపై ఆర్థిక శాఖతో తలెత్తిన వివాదం నేపథ్యంలో పలు అంశాలు తెరపైకి వచ్చాయి. బిల్లుల చెల్లింపుపై ఫస్ట్ ఇన్ ఫస్ట్ ఔట్ విధానం అమలు చేయాలని కాంట్రాక్టర్లు మొదట్నుంచి డిమాండ్ చేస్తున్నారు.సీఎఫ్ఎంఎస్ విధానంలో అమలు చేస్తున్న విధానాల్లో లోపాలను కాంట్రాక్టర్లు ఎత్తి చూపుతుంటే తమ చేతుల్లో ఏముందని అధికారులు నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా దాదాపు 7వేల మంది కాంట్రాక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి దాదాపు రూ.3వేల కోట్ల రుపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. మార్చి నెలాఖరులోగా బ్యాంకు రుణాలను రీ షెడ్యూల్ చేయడం కోసం బకాయిల్లో కొంత మేరకు విడుదల చేయాలని కాంట్రాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు.ఏపీలో కాంట్రాక్టర్లు చేపట్టిన హై ఇంపాక్ట్ పనులు, డిజాస్టర్ మేనేజ్మెంట్ పనులు, పోలవరం పునరావాస కాలనీల నిర్మాణం, పీహెచ్‌సీల నిర్మాణం, తాగునీటి పైప్‌లైన్ల నిర్మాణం, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులు, కాల్వల మరమ్మతులు ఉన్నాయి. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల నిర్మాణం, మరమ్మతులు, హౌసింగ్, డ్రైనేజీ వంటి పనులు కూడా చేశారు.గత ఐదేళ్లలో చేపట్టిన పనులతో పాటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 9 నెలలుగా చేపట్టిన పనులకు సంబంధించి బిల్లులు కూడా భారీగా బకాయి పడ్డారు. నియోజక వర్గాల్లో అత్యవసరం చేపట్టాల్సిన పనుల్ని స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రుల సిఫార్సులతో ఆగమేఘాలపై పనులు అప్పగించి పూర్తి చేయించారు.బిల్లుల చెల్లింపు వ్యవహారంలో గత ఐదేళ్లుగా కొత్త పద్ధతులు మొదలయ్యాయి. ముందు పూర్తి చేసిన పనులకు ముందుగా చెల్లించే విధానానికి తిలోదకాలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అదే పద్ధతి అనుసరిస్తున్నారు. బడా కాంట్రాక్టు సంస్థలకు మాత్రమే చెల్లింపులు చేస్తూ చిన్నాచితక కాంట్రాక్టర్లను వదిలేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎల్వోసిల నుంచి చెల్లింపుల వరకు కొందరికే ప్రాధాన్యత ఇవ్వడంపై కాంట్రాక్టర్లలో అసహనం నెలకొంది.ఈ క్రమంలో రాయలసీమలోని చిత్తూరు, కడప, పులివెందులలో చేసిన పనులకు బిల్లులు చెల్లించడం వెలుగు చూసింది. అయా ప్రాంతాల్లో చేపట్టిన పనుల్ని క్యాపిటల్ హెడ్స్ నుంచి నిధులు కేటాయించడంతో ప్రభుత్వం మారినా వాటికి నిధుల కొరత లేకుండా చెల్లింపులు జరిగిపోయినట్టు కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. మరోవైపు ఆర్థిక శాఖ బాధ్యులు సూచించిన వారికి మాత్రమే చెల్లింపులు జరిగాయని, గత ప్రభుత్వంలో నష్టపోయినట్టే ఇప్పుడు కూడా చిన్న కాంట్రాక్టర్లు రోడ్డున పడుతున్నారని చెబుతున్నారు. కాంట్రాక్టర్లకు ఏప్రిల్ వరకు బిల్లులు చెల్లించలేమని ఆర్థిక శాఖ అధికారులు తేల్చి చెప్పడం కాంట్రాక్టర్లను ఆందోళనకు గురి చేస్తోంది. అధికారుల వాదన మాత్రం మరోలా ఉంది.

బిల్లుల చెల్లింపు ప్రాధాన్యతలు ప్రభుత్వమే నిర్ణయిస్తుందని ఇందులో ఆర్థిక శాఖ పాత్ర నామమాత్రంగా ఉందని చెబుతున్నారు. బిల్లుల చెల్లింపు కోరుతూ ఆర్థిక శాఖకు కాంట్రాక్టర్లు వచ్చినపుడు కూడా ప్రభుత్వ పెద్దలను సంప్రదించాలని సెక్రటరీ సూచించినట్టు చెబుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రస్తుత ఆర్థిక స్థితి బిల్లులకు చెల్లింపుకు అనువుగా లేదని,ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపు, తప్పనిసరిగా అమలు చేయాల్సిన పథకాలకు అతి కష్టమ్మీద నిధులు సమీకరిస్తున్నట్టు వివరించినట్టు చెబుతున్నారు. కాంట్రాక్టర్ల సమస్యపై అధికారులకు సానుభూతి ఉన్నా ఖజానా ఉన్న పరిస్థితుల్లో చెల్లింపులపై సొంతంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేదని ఏపీ ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి.కొందరికే చెల్లింపులు జరుగుతున్నాయనే ఆరోపణల్ని కూడా ఆర్థిక శాక వర్గాలు తోసిపుచ్చాయి. ప్రాధాన్యత క్రమంలో అందరికి పెండింగ్ బిల్లుల్ని క్లియర్ చేస్తున్నట్టు చెప్పారు. 2014–19 మధ్య కాలంలో పెండింగ్ ఉన్న బిల్లుల్ని ఇప్పుడు క్లియర్ చేస్తున్నట్టు తెలిపారు. బిల్లులు ఎవరికి చెల్లించాలనే నిర్ణయం అధికారుల వద్ద ఉండదనే సంగతి కాంట్రాక్టర్లకు కూడా తెలుసని, ప్రభుత్వంతోనే ఈ వ్యవహారాన్ని తేల్చుకోవాలని సూచిస్తున్నారు.

# మరో సిక్స్ లైన్ హైవే

విశాఖపట్టణం, మార్చి 15, ఆంధ్రప్రదేశ్‌లో కొత్త నేషనల్ హైవేలు, గ్రీన్ ఫీల్డ్ హైవేల పనువు వేగంగా సాగుతున్నాయి. కొన్ని హైవేల పనులు ముగింపు దశకు చేరాయి. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు కీలమైన, మెరుగైన రవాణా సౌకర్యం కోసం చేపట్టిన గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణ పనులు చివరి దశకు వచ్చాయి. ఈ హైవే విశాఖ – రాయపూర్ మధ్య ఆరు వరుసలగా ఎకనామిక్ కారిడార్ ఎక్స్‌ప్రెస్ హైవే 130 సీడీగా నిర్మాణం అవుతోంది. రూ.20 వేల కోట్లతో ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ నిధులతో.. ఎలాంటి అడ్డంకులు లేకుండా దూరాభారాన్ని తగ్గించేందుకు కేంద్రం ఈ హైవే నిర్మాణ పనులు చేపట్టింది. త్వరలోనే నిర్మాణ పనులు చివరి దశకు వచ్చాయి.ఈ నేషనల్ హైవే ఛత్తీస్‌గఢ్ రాయపూర్‌లోని అభన్‌పూర్ దగ్గర గ్రీన్‌ఫీల్డ్ హైవేగా మొదలవుతుంది..

అక్కడి నుంచి ఉత్తరాంధ్రలోని పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లా కొత్తవలస మండలం సంతపాలెం మీదుగా అనకాపల్లి జిల్లా సబ్బవరం దగ్గర ముగియనుంది. మూడు జిల్లాల పరిధి (విజయనగరం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి)లో రూ.3,215.81 కోట్ల విలువైన పనులు చేపట్టారు. ఈ క్రమంలో మూడు జిల్లాల్లో ఇంటర్ ఛేంజింగ్ ఫ్లైఓవర్లు నిర్మించారు. వీటితో గ్రీన్ ఫీల్డ్ హైవే నుంచి వాహనాలు మిగతా రోడ్లలోకి, హైవే పైకి వెళ్లడానికి వీలుగా ఉంటుందంటున్నారు. రాయపూర్–విశాఖ మధ్య దూరం 590 కి.మీ ఉంటే.. గ్రీన్‌ఫీల్డ్ హైవేతో 464.662 కి.మీకు తగ్గుతాయంటున్నారు.ఈ హైవేతో ప్రయాణ సమయం 14 గంటల నుంచి 9 గంటలకు తగ్గుతుందని అధికారులు అంచనా వేశారు. ఈ మేరకు ఉత్తరాంధ్ర నుంచి సాధారణ ప్రయాణికులతో పాటు వాణిజ్య వాహనాలకు ఉపయోగకరంగా ఉంటుంది అంటున్నారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధితో పాటుగా ఆ చుట్టుపక్కల భూముల్లో ధరల పెరిగాయంటున్నారు. ఈ హైవేతో విశాఖపట్నంలో రెండు పోర్టులతో జాతీయ, అంతర్జాతీయ స్థాయి కార్గో కార్యకలాపాలకు వీలవుతుంది అంటున్నారు.

# కనిపించని ఆర్కే...

గుంటూరు, మార్చి 15, మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి గత కొద్ది రోజులుగా యాక్టివ్ గా కనిపించడం లేదు. ఆయన కొన్ని నెలల నుంచి రాజకీయాలకు దూరంగా ఉన్నారు. పూర్తిగా వ్యవసాయానికే పరిమితం అయినట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆయన సైలెంట్ అయినట్లు తెలిసింది. మంగళగిరి నియోజకవర్గంలోనూ ఆయన కార్యకర్తలను కలవడం లేదు. చంద్రబాబు నాయుడుపై న్యాయస్థానాలకు వెళ్లడంతో పాటు అనేక కేసులు వేయడంతో తనకు ఈ పరిస్థితుల్లో ఇబ్బందులు తలెత్తే అవకాశముందని భావించి ఆళ్ల రామకృష్ణారెడ్డి మౌనాన్నే ఆశ్రయించినట్లు కనపడుతుంది. వైసీపీ అధినేత జగన ను వచ్చి కలిసిన సందర్భం కూడా లేకపోవడం విశేషం.ఆళ్ల రామకృష్ణారెడ్డి వరసగా రెండుసార్లు మంగళగిరి నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. 2014, 2019 ఎన్నికల్లో ఆయన వైసీపీ నుంచి గెలిచారు. 2019 ఎన్నికల్లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పై విజయం సాధించారు. అయితే మంత్రివర్గంలో వైఎస్ జగన్ కు ఆయన చోటు కల్పించలేదు. ఎన్నికల ప్రచారంలో నాడు మంత్రి పదవి ఇస్తామనని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని వదిలేశారు. మంత్రి పదవిదక్కలేదన్న అసంతృప్తితో ఉన్నారు. గత ఎన్నికల్లో ఆళ్ల రామకృష్ణారెడ్డిని పక్కన పెట్టి మంగళగిరి టిక్కెట్ ను చిరంజీవికి ఇచ్చారు. దీంతో ఆళ్ల రామకృష్ణారెడ్డి తన ఎమ్మెల్యే పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. జగన్ ను కూడా నాడు కలిసేందుకు ఇష్టపడలేదు.ఆళ్ల రామకృష్ణారెడ్డి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైఎస్ షర్మిల ఏపీ కాంగ్రెస్ చీఫ్‌గా నియమితులు కావడంతో ఆమె వెంట నడవాలని భావించి కాంగ్రెస్ కండువా కప్పేసుకున్నారు. కానీ తర్వాత మళ్లీ కాంగ్రెస్ కు గుడ్ బై చెప్పి తిరిగి వైసీపీ లోకి వస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు జగన్ కూడా ఆళ్ల రామకృష్ణారెడ్డిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వం తరుపునే కాకుండా, పార్టీ విషయాలపై బలమైన గొంతుకగా ఆళ్ల రామకృష్ణారెడ్డి ఉండేవారు. మొన్నటి ఎన్నికల్లో మంగళగిరి నుంచి నారా లోకేశ్ విజయం సాధించడంతో పాటు వరసగా వైసీపీ నేతలపై కేసులు నమోదవుతుండటంతో ఆయన కొంత డైలమాలో పడినట్లు సమాచారం.వైసీపీలో మరొక చర్చ జరుగుతుంది. ఆయనకు మంగళగిరి సీటు కాకుండా ఈసారి సత్తెనపల్లి సీటును ఇచ్చేందుకు జగన్ సిద్ధమయినట్లు వార్తలు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆళ్ల రామకృష్ణారెడ్డి మంగళగిరిని వదిలి పెట్టి వెళ్లేందుకు ఇష్టపడటం లేదని తెలిసింది.



# అర్ధరాత్రి గోవుల అపహరణ

## గూడూరు రెండో పట్టణ పోలీసు స్టేషన్ లో వరుస ఫిర్యాదులు

గుడూరు,తిరుపతి జిల్లా గూడూరులో గోవులు మాయం మిస్టరీగా మారింది. వరుస ఘటనలతో “పుష్ప” స్మగ్లింగ్ ను తలపించేలా నెంబరు ప్లేట్ లేని రక రకాల వాహనాల్లో గోవులను స్మగ్లింగ్ చేయడం తిరుపతి జిల్లా గూడూరులో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గత 20 రోజులుగా సుమారు 150కి పైగా, కోటి రూపాయల విలువైన గోవులు మాయం అయినట్లు అంచనా. ఇక్కడ మాయమవుతున్న గోవులు సముద్ర మార్గంలో విదేశాలకు అక్రమంగా ఎగుమతి అవుతున్నాయా..? అనే అనుమానాలు లేకపోలేదు. భారతీయ జీవన విధానంలో భాగమైన గోవులను అంతం చేసేందుకు రెండు, మూడు ముఠాలుగా ఏర్పడి గోవులకు మత్తు ఇచ్చి వాటిని ప్యాసింజర్, ట్రక్ లలో ఎక్కించి అర్ధరాత్రి వేళ అక్రమంగా తరలించుకు వెళుతున్నట్లు సిసి కెమెరాల్లో రికార్డయిన వీడియోల్లో కనిపిస్తోంది. గూడూరు నిమ్మ మార్కెట్లో ఎద్దుల బండ్లు వద్ద కట్టి ఉంచిన ఎద్దుల అపహరణతో మొదలు పెట్టిన పర్వం నేటికీ కొనసాగుతోంది.

# మొలల వ్యాధికి గుడ్ బై.. రోజూ ఈ దివ్యౌషధం తీసుకుంటే ఉపశమనం!



మొలలు, వీటినే హెమోరాయిడ్స్ అని కూడా అంటారు, ఇవి మలద్వారం మరియు పురీషనాళం లోపల వాపు, నొప్పి మరియు రక్తస్రావం కలిగించే సిరలు. ఈ సమస్యతో బాధపడేవారికి ఇది చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. కూర్చోవడం, నడవడం, చివరికి మలవిసర్జన చేయడం కూడా కష్టంగా మారుతుంది. అయితే, శుభవార్త ఏమిటంటే, మనకు ప్రకృతి ప్రసాదించిన ముల్లంగి ఈ సమస్యకు ఒక సహజ పరిష్కారంగా ఉపయోగపడుతుంది. ముల్లంగిలో దాగి ఉన్న అద్భుత గుణాలు: ముల్లంగిలో అధిక మొత్తంలో పీచుపదార్థం ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది, మలం సులభంగా కదిలేలా చేస్తుంది. తద్వారా మొలలపై ఒత్తిడి తగ్గుతుంది. దీనిలో నీటి శాతం అధికంగా ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది, మలాన్ని మృదువుగా చేస్తుంది. ముల్లంగిలో ఉండే యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు మొలల వల్ల కలిగే వాపు , నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, తద్వారా మలబద్ధకం మరియు మొలల సమస్యలు రాకుండా చూస్తుంది. అంతే కాకుండా. ముల్లంగి రసం రక్తస్రావాన్ని ఆపడానికి సహాయపడుతుంది. ప్రతిరోజూ ఉదయం పరగడుపున ఒక గ్లాసు ముల్లంగి రసం తాగడం వల్ల మొలల సమస్య తగ్గుతుంది. ముల్లంగిని సన్నగా తురిమి, పెరుగు, నిమ్మరసం, కొత్తిమీరతో కలిపి సలాడ్ లాగా తయారుచేసుకోవచ్చు. ముల్లంగితో కూర, పచ్చడి వంటివి తయారుచేసుకొని ఆహారంలో భాగంగా చేసుకోవచ్చు. అంతే కాకుండా వీటిని మెత్తగా పేస్ట్ చేసి, మొలలపై రాయడం వలన నొప్పి , వాపు తగ్గుతాయి. ముల్లంగితో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలు: రోజుకు కనీసం 8 గ్లాసుల నీరు తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది మరియు మలబద్ధకం నివారించబడుతుంది. పీచుపదార్థం అధికంగా ఉండే పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు వంటివి ఆహారంలో ఎక్కువగా తీసుకోండి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. మలవిసర్జన సమయంలో ఎక్కువ ఒత్తిడి పెట్టడం వల్ల మొలలు మరింత ఇబ్బంది పెడతాయి. దీనిని సరైన పద్ధతిలో ఉపయోగించడం ద్వారా మొలల వల్ల కలిగే బాధల నుండి సహజంగా ఉపశమనం పొందవచ్చు. అయితే, సరైన ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులు చేసుకోవడం కూడా చాలా ముఖ్యం.

# కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోండి!

మానవ శరీరంలో ముఖ్యమైన అవయవాలు మూత్రపిండాలు. మూత్రపిండాలు సక్రమంగా పనిచేస్తేనే మన శరీరంలోని మిగతా అంగాల పనితీరు కూడా బాగుంటుంది. ప్రస్తుతం భారతదేశంలో మూత్రపిండాల వ్యాధులతో బాధపడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. తొలిదశలో మూత్ర పిండాల గురించి పట్టించుకోక పోవటం ఇందుకు ఒక కారణంగా చెప్పొచ్చు. కిడ్నీలను కాపాడుకోవటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రస్తుతం రకరకాల మూత్రపిండాల సమస్యలు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. అధిక రక్తపోటు, మధుమేహం, డెంగ్యూ, మలేరియా, హెచ్ఐవి పాజిటివ్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు, మూత్రపిండాలలో రాళ్లు కొన్ని రకాల మందుల వల్ల కూడా కిడ్నీ సమస్యలు వస్తాయి .అయితే మనం మన కిడ్నీలను కాపాడుకోవాలంటే ఏం చేయాలి ? అనేది ప్రతి ఒక్కరు కచ్చితంగా తెలుసుకోవాలి . కిడ్నీలను కాపాడుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. కిడ్నీల విషయంలో ఈ జాగ్రత్తలు అవసరం కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారంలో ఉప్పు తక్కువ తీసుకోవాలి. మాంసాహారాన్ని ఎక్కువ తీసుకోకూడదు. కిడ్నీల ఆరోగ్యం కోసం ప్రతి రోజు కనీసం ఒక 30 నిమిషాల పాటు అయినా వ్యాయామం చేయాలి. మనం తినే ఆహారంలో కచ్చితంగా ఫైబర్ కంటెంట్ ఉండేలా చూసుకోవాలి. ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లు ఉంటే మానుకోవాలి.నొప్పులకు సంబంధించి చీటికిమాటికి టాబ్లెట్లు, అనవసరమైన స్టెరాయిడ్లు వాడకుండా ఉండాలి. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు నిర్లక్ష్యం చెయ్యొద్దు ఇక మధుమేహంతో బాధపడేవారు, హైబీపీతో బాధపడుతున్న వారు, తరచూ పరీక్షలు చేసుకుంటూ వైద్యుల సలహాల మేరకు మందులు వాడాలి. రక్తహీనతతో బాధపడుతున్న వారు నీరసం, ఒళ్ళు నొప్పులు, ఆయాసం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నవారు వైద్యుల సలహా మేరకు మూత్రపిండాల పనితీరును చెక్ చేయించుకుని అవసరమైతే మందులు వాడాలి. దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడేవారు పొరబాటున కూడా నిర్లక్ష్యంగా ఉండొద్దు.కిడ్నీ సమస్యలు వస్తే ఆరోగ్యమే కాదు ఆర్థికంగా నష్టం ఇక మూత్రపిండాల సమస్యల వల్ల ఆరోగ్యపరమైన ఇబ్బందులే కాకుండా ఆర్థికపరమైన ఇబ్బందులు కూడా వస్తాయి. కిడ్నీ సమస్యలను గుర్తించడం లేట్ చేస్తే చికిత్సకు చాలా ఖర్చు చేయాల్సి కూడా వస్తుంది. అందుకే మూత్రపిండాల ఆరోగ్యం పైన ప్రతి ఒక్కరూ కచ్చితంగా దృష్టి పెట్టాలి. మూత్రపిండాలను కాపాడుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను కచ్చితంగా తీసుకోవాలి.




# బీపీని నిర్లక్ష్యం చేస్తే గుండెపోటు ఖాయమా?

గుండెపోటు.. ఈ మాట వింటేనే చాలామంది గుండెల్లో దడ పుడుతుంది. ఎందుకంటే, ఇది ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలకు కారణమవుతున్న ప్రధాన సమస్యల్లో ఒకటి. అయితే, గుండెపోటు రావడానికి అనేక కారణాలు ఉంటాయి. అందులో ముఖ్యమైనది అధిక రక్తపోటు  బీపీని నిర్లక్ష్యం చేయడం అంటే గుండెపోటును కొనితెచ్చుకోవడమే అంటున్నారు వైద్య నిపుణులు. అధిక రక్తపోటు (బీపీ) అంటే ఏమిటి? మన శరీరంలోని రక్తనాళాల గోడలపై రక్తం ప్రవహించేటప్పుడు కలిగించే ఒత్తిడిని రక్తపోటు అంటారు. ఈ ఒత్తిడి సాధారణ స్థాయి కంటే ఎక్కువగా ఉంటే దానిని అధిక రక్తపోటు లేదా బీపీ అంటారు. బీపీని రెండు సంఖ్యల రూపంలో కొలుస్తారు – సిస్టోలిక్ డయాస్టోలిక్ సిస్టోలిక్ అంటే గుండె సంకోచించినప్పుడు ఉండే ఒత్తిడి, డయాస్టోలిక్ అంటే గుండె సడలినప్పుడు ఉండే ఒత్తిడి. సాధారణంగా, 120/80 ఎఎఊఱ కంటే తక్కువగా ఉంటే దానిని సాధారణ రక్తపోటుగా పరిగణిస్తారు. అంతకంటే ఎక్కువగా ఉంటే అది అధిక రక్తపోటు కిందకు వస్తుంది బీపీ పెరిగితే ఏమవుతుంది? అధిక రక్తపోటును 'సైలెంట్ కిల్లర్' అని కూడా పిలుస్తారు. ఎందుకంటే, చాలా సందర్భాల్లో దీని లక్షణాలు అంత సులభంగా బయటపడవు. కానీ, లోలోపల మాత్రం శరీరంలోని వివిధ అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా గుండె, మెదడు, మూత్రపిండాలు, కళ్ళు వంటి ప్రధాన అవయవాలకు నష్టం కలిగిస్తుంది. బీపీ పెరిగితే గుండెకు ప్రమాదమా? అధిక రక్తపోటు గుండెకు అత్యంత ప్రమాదకరం. ఎందుకంటే ఇది గుండెపై అదనపు భారం. రక్తపోటు పెరిగినప్పుడు, రక్తాన్ని సరఫరా చేయడానికి గుండె ఎక్కువ కష్టపడాల్సి వస్తుంది. దీనివల్ల గుండె కండరాలు మందంగా మారతాయి. ఇది గుండె సామర్థ్యాన్ని తగ్గిస్తుంది, గుండె వైఫల్యానికి దారితీస్తుంది. అధిక రక్తపోటు రక్తనాళాల లోపలి పొరలను దెబ్బతీస్తుంది. దీనివల్ల కొవ్వు, కొలెస్ట్రాల్ వంటివి పేరుకుపోయి రక్తనాళాలు గట్టిపడతాయి (అథెరోస్క్లెరోసిస్). ఈ పరిస్థితి గుండెకు రక్తప్రసరణను తగ్గిస్తుంది, గుండెపోటుకు దారితీస్తుంది. అధిక రక్తపోటు వల్ల రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టే ప్రమాదం ఉంది. ఈ గడ్డలు గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనులలో ఏర్పడితే, అది గుండెపోటుకు దారితీస్తుంది. గుండెపోటు లక్షణాలు ఎలా ఉంటాయి? గుండెపోటు లక్షణాలు ఒక్కొక్కరిలో ఒక్కోలా ఉండవచ్చు. అయితే, సాధారణంగా కనిపించే లక్షణాలు కొన్ని ఉన్నాయి. ఛాతీలో నొప్పి లేదా అసౌకర్యం. ఇది ఛాతీ మధ్యలో లేదా ఎడమవైపు నొప్పి, బిగుతుగా అనిపించడం, మంటగా ఉండటం వంటి రూపాల్లో ఉండవచ్చు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. విపరీతమైన చెమటలు పట్టడం. వికారం, వాంతులు, తల తిరగడం, బలహీనంగా అనిపించడం. దవడ, మెడ, వీపు, చేతుల్లో నొప్పి వంటి లక్షణాలు కన్పిస్తాయి. అధిక రక్తపోటును నియంత్రించడానికి జీవనశైలిలో మార్పులు చేసుకోవడం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, తక్కువ కొవ్వు ఉండే పాల ఉత్పత్తులు, చేపలు వంటివి ఎక్కువగా తీసుకోవాలి. ఉప్పు, చక్కెర, కొవ్వు పదార్థాలను తగ్గించాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. వారానికి కనీసం 150 నిమిషాల పాటు మితమైన వ్యాయామం చేయాలి. నడక, జాగింగ్, సైక్లింగ్ వంటివి మంచి ఎంపికలు. అధిక బరువు ఉంటే తగ్గించుకోవాలి. ధూమపానం, మద్యపానం మానేయాలి. ఇవి రక్తపోటును పెంచుతాయి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. దీనికోసం యోగా, ధ్యానం వంటివి సహాయపడతాయి. అవసరమైతే వైద్యుల సలహా మేరకు మందులు వాడాలి. అధిక రక్తపోటును నిర్లక్ష్యం చేయడం అనేది గుండెపోటుతో సహా అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి, బీపీని ఎప్పటికప్పుడు గమనిస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా దానిని నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం.




# పరగడుపున వేపాకు తింటే మీ శరీరంలో జరిగే అద్భుతాలు అన్నీ ఇన్నీ కావు!



వేపాకు.. ఆయుర్వేదంలో వేపాకుకు ఉండే పాత్ర అంతా ఇంతా కాదు. వేపాకు తింటే చాలా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ప్రతిరోజు వేపాకును నమలటం అలవాటు చేసుకుంటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్ని ఇన్ని కావు. మరి వేపాకుతో మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. వేపాకును తింటే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు వేపాకును ప్రతిరోజు పరగడుపున తినడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. వేపాకు మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తుంది. డయాబెటిస్ బాధితులు ప్రతిరోజు ఉదయం వేపాకును తినడం ఎంతో మంచిది. వేపాకులో ఉండే గుణాలు జీర్ణవ్యవస్థను శుభ్రం చేసి, మనకు జీర్ణ సంబంధిత వ్యాధులు రాకుండా చూస్తాయి. వేపాకులో ఉండే పోషకాలు మన వ్యాధి నిరోధక శక్తిని పెంచి అనారోగ్యాల నుండి కాపాడతాయి. లివర్ కు, రక్త శుద్ధికి వేపాకు బెస్ట్ ప్రతిరోజు ఉదయం వేపాకు తినడం కాలేయానికి మేలు చేస్తుంది. కాలేయ సంబంధిత సమస్యలు వేపాకు తింటే మాయమవుతాయి. వేపాకు మన శరీరంలోని రక్తాన్ని శుద్ధి చేస్తుంది. మన చర్మాన్ని కాపాడుతుంది. ఇతర అవయవాలకు కూడా మేలు చేస్తుంది. వేపాకును ప్రతిరోజు తీసుకుంటే వేపాకులో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాల వల్ల చర్మం పైన వచ్చే మొటిమలు, మచ్చలు, ఇతర ఇన్ఫెక్షన్లు మాయమవుతాయి. వేపాకుతో ఒత్తిడికి చెక్ ఇక ప్రతిరోజు పరగడుపున వేపాకును తినడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. మానసిక ఆందోళనలు నయం చేయడంలో వేపాకు కీలకంగా పనిచేస్తుంది. ఇక వేపాకులో ఉండే ఫైబర్ కారణంగా మలబద్ధకం వంటి సమస్యలు పోతాయి. అయితే ప్రతిరోజు ఉదయాన్నే పరగడుపున మూడు నుంచి నాలుగు వేపాకులను నమిలి తినాలి. వేపాకులను తినలేకుంటే వేపాకు రసం కూడా తీసుకోవచ్చు . వేపాకును అలా తీసుకోవటం మంచిది కాదు వేపాకు పొడిని కూడా నీటిలో కలుపుకుని తాగవచ్చు. అయితే ఎక్కువగా తీసుకోవడం మాత్రం మంచిది కాదు. వేపాకును తీసుకునే వారికి ఎటువంటి దుష్ప్రభావాలు కనిపించినా, వెంటనే దానిని వాడడం మానేయాలి. దీర్ఘకాలిక వ్యాధులకు, సీజనల్ వ్యాధులకు, రకరకాల ఇన్ఫెక్షన్లకు దివ్య ఔషధంలా పనిచేసే వేపాకులో ఉన్న గుణాలను దృష్టిలో పెట్టుకుని ప్రతిరోజు ఒక క్రమ పద్ధతిలో దాని వినియోగం చేస్తే అది ఖచ్చితంగా సత్ఫలితాలను ఇస్తుంది.

# డయాబెటిస్ మూత్రపిండాలను దెబ్బతీస్తుందా.. ఇది ప్రాణాలకే ప్రమాదమా?

డయాబెటిస్ (మధుమేహం) నేడు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందిని ప్రభావితం చేస్తున్న దీర్ఘకాలిక వ్యాధి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉండటం వలన సంభవిస్తుంది. డయాబెటిస్ మూత్రపిండాల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ రెండింటి మధ్య అవినాభావ సంబంధం ఉంది.. శరీరంలోని అద్భుత వడపోత వ్యవస్థ మూత్రపిండాలు: మూత్రపిండాలు మన శరీరంలో చాలా ముఖ్యమైన అవయవాలు. ఇవి రక్తాన్ని శుద్ధి చేసి, వ్యర్థ పదార్థాలను, అదనపు ద్రవాలను మూత్రం ద్వారా బయటకు పంపుతాయి. అంతేకాకుండా, ఇవి రక్తపోటును నియంత్రించడంలో, ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని ప్రేరేపించడంలో, ఎముకల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి.డయాబెటిస్ మూత్రపిండాలను ఎలా దెబ్బతీస్తుంది? డయాబెటిస్ ఉన్నవారిలో అధిక రక్త చక్కెర స్థాయిలు కాలక్రమేణా మూత్రపిండాలలోని చిన్న రక్తనాళాలను దెబ్బతీస్తాయి. దీనిని 'డయాబెటిక్ నెఫ్రోపతీ' అంటారు. ఈ రక్తనాళాలు దెబ్బతినడం వలన మూత్రపిండాలు రక్తాన్ని సరిగ్గా వడపోయలేవు. ఫలితంగా, వ్యర్థ పదార్థాలు, విషపదార్థాలు శరీరంలో పేరుకుపోతాయి. ఇది మూత్రపిండాల వైఫల్యానికి దారితీస్తుంది. డయాబెటిక్ నెఫ్రోపతీ: నిశ్శబ్ద హంతకుడు డయాబెటిక్ నెఫ్రోపతీ చాలా నెమ్మదిగా ముదిరే వ్యాధి. ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలు కనిపించకపోవచ్చు. అందుకే దీనిని 'నిశ్శబ్ద హంతకుడు' అని కూడా అంటారు. వ్యాధి ముదిరే కొద్దీ కాళ్ల వాపు, అధిక రక్తపోటు, మూత్రంలో ప్రోటీన్, తరచుగా మూత్రవిసర్జన, అలసట, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎలా? డయాబెటిస్ ఉన్నవారు తమ మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం: మందులు, ఆహార నియమాలు, వ్యాయామం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవాలి. అధిక రక్తపోటు మూత్రపిండాల వ్యాధిని మరింత వేగంగా ముదిరేలా చేస్తుంది. కాబట్టి, రక్తపోటును 130/80 ఎఎఊఱ కంటే తక్కువగా ఉంచుకోవాలి. ఖీవఇనీఎఎవనిటవట పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, తక్కువ కొవ్వు ఉండే పాల ఉత్పత్తులు, లీన్ ప్రోటీన్ వంటి ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి. ఉప్పు, చక్కెర, కొవ్వు పదార్థాలను పరిమితం చేయాలి.




# సుమ వారసుడు.. ఏదో గట్టిగానే ట్రై చేస్తున్నాడు




టాలీవుడ్‌లో ఈమధ్య కుర్ర హీరోలు చిన్న బడ్జెట్ లోనే మొదలైన బాక్సాఫీస్ వద్ద ఊహించని సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నారు. ఇక అదే ట్రాక్ లో మరో ఆసక్తికరమైన ప్రయోగాత్మక చిత్రంగా మౌగ్లీ 2025 వస్తోంది. ప్రముఖ యాంకర్ సుమ కనకాల తనయుడు రోషన్ కనకాల ఈ సినిమాతో తన కెరీర్‌లో కొత్త ట్రెండ్ సృష్టించబోతున్నాడు. బబుల్‌గమ్ సినిమా ద్వారా యువ ప్రేక్షకులను ఆకట్టుకున్న రోషన్, ఇప్పుడు పూర్తిగా డిఫరెంట్ అవతారంలో కనిపించబోతున్నాడు. జాతీయ అవార్డు గ్రహీత సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌తోనే సరికొత్త హైప్ క్రియేట్ చేసింది. ఇటీవల విడుదలైన రోషన్ బర్త్‌డే స్పెషల్ పోస్టర్ లో అతను ఫైరీ యాక్షన్ లుక్ ఆకట్టుకుంది. సినిమా టైటిల్ మౌగ్లీ 2025 అన్నప్పటికీ, ఇది అడవిలో మాత్రమే నడిచే కథ కాదని, దీని వెనుక ఓ గొప్ప యాక్షన్ డ్రామా ఉందని పోస్టర్ స్పష్టంగా చెప్పకనే చెప్పింది. చేతికి రఫ్ లుక్ ఉన్న గ్లౌజ్, మెడలో తాడు, ఫిట్ బాడీ లాంగ్ హెయిర్ స్టైల్ తో రోషన్ పూర్తిగా ట్రాన్స్‌ఫార్మ్ అయినట్లు కనపడింది. వారసత్వ పోరాటాన్ని సూచించనట్లు ఉంది. ఇకపోతే ఈ చిత్రంలో సాక్షి సాగర్ మడోల్కర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె పాత్ర కూడా కొత్తదనంతో మిళితమై ఉంటుందని టాక్. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో ఆమె ఇంటెన్స్ లుక్ ఆకట్టుకుంది. ఈ సినిమాకు కాల భైరవ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండడం మరో విశేషం. అతని మ్యూజిక్ ఈ సినిమా విజయంలో కీలకమైన పాత్ర పోషించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమా భారీ స్థాయిలో తెరకెక్కుతోంది. రోషన్ నటన, సందీప్ రాజ్ టేకింగ్, కాలభైరవ సంగీతం అన్నీ కలిసి సినిమాపై భారీ అంచనాలు పెంచనున్నట్లు తెలుస్తోంది. కలర్ ఫోటో తర్వాత సందీప్ రాజ్ మరో బిగ్ హిట్ కొట్టేందుకు వస్తున్నాడు. కథ, టెక్నికల్ టీమ్, గ్రాండియర్ ప్రొడక్షన్ వాల్యూస్ అన్నీ కూడా ఈ సినిమాకు ప్లస్ కానున్నాయి. రోషన్ తన డెబ్యూట్ చిత్రంలో లవ్ స్టోరీ చేసినప్పటికీ, ఈసారి పర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న పాత్రను ఎంచుకున్నాడు. టాలీవుడ్‌లో ఇప్పటి వరకు చూసిన లవ్ స్టోరీల కంటే మౌగ్లీ 2025 మాస్, యాక్షన్, అడ్వెంచర్, ఎమోషన్ కలిపిన భారీ ప్రాజెక్ట్‌గా నిలవనుంది. ప్రస్తుతం షూటింగ్ వేగంగా జరుగుతోంది. రాబోయే రోజుల్లో మరిన్ని అప్‌డేట్స్ వస్తే, సినిమాపై మరింత ఆసక్తి పెరుగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.



# సినీ ఇండస్ట్రీలో ఉండాలంటే సిగ్గు ఉండకూడదు

నితిన్ హీరోగా నిత్య మీనన్ హీరోయిన్ గా విజయ్ కుమార్ కొండా దర్శకత్వంలో వచ్చిన సినిమా గుండెజారి గల్లంతయ్యిందే. 2013లో రిలీజైన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయిన విషయం తెలిసిందే. ఆల్రెడీ నితిన్, నిత్య కలిసి చేసిన ఇష్క్ మూవీ మంచి హిట్ అవడం, అదే హీరోహీరోయిన్ కాంబినేషన్ లో వచ్చిన గుండెజారి గల్లంతయ్యిందే కూడా హిట్ అవడంతో నితిన్-నిత్యను సూపర్ హిట్ పెయిర్ అనేశారు ఆడియన్స్. ఈ సినిమాలో ఇండియన్ బ్యాడ్మింటన్ స్టార్ గుత్తా జ్వాలా ఓ స్పెషల్ సాంగ్ చేసిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ సినిమా కంటే ముందు కూడా తనకు చాలా సినిమాల్లో ఆఫర్లు వచ్చినట్టు గుత్తా జ్వాలా రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. బ్యాడ్మింటన్ లో పీక్ లో ఉన్నప్పుడు తనకు పలు సినీ ఛాన్సులు వచ్చాయని, కానీ వాటన్నింటినీ తాను తిరస్కరించినట్టు జ్వాలా తెలిపారు. ఇండస్ట్రీలో తనకెంతో మంది ఫ్రెండ్స్ ఉన్నారని, ఇండస్ట్రీలో ఉంటే ఎలా ఉండాలో వారిని చూస్తే అర్థమవుతుందని,



తాను వారిలా ఉండలేనని, సినిమాల్లో ఉండాలంటే మనమెంతో మారాలని, సిగ్గు పడకుండా ప్రతీ విషయంలో అడ్జస్ట్ అవుతూ ఉండాలని, తన భర్త విష్ణు విశాల్ కూడా సినిమాల్లో ఉన్నారని చెప్పిన జ్వాలా, ఫిల్మ్ ఇండస్ట్రీలో ఉండేవారికి 24 గంటలూ ఏదొక పని ఉంటుందని, కానీ స్పోర్ట్స్ పర్సన్స్ కు అలా కాదని, 10 గంటలు ప్రాక్టీస్ చేస్తే తర్వాత రెస్ట్ తీసుకోవచ్చని అన్నారు. ఇన్ని తెలిసినప్పటికీ గుండెజారి గల్లంతయ్యిందే సినిమాలో సాంగ్ చేయడానికి రీజన్ మాత్రం తన ఫ్రెండ్ నితినే అని ఆమె చెప్పుకొచ్చింది. ఓ సారి పార్టీలో ఉన్నప్పుడు నితిన్ తనకు ఆ స్పెషల్ సాంగ్ గురించి చెప్పి ఆ సాంగ్ ను చేయమని అడిగాడని, దానికి తాను క్యాజువల్ గా ఓకే చెప్పానని, కానీ మూడ్నెళ్ల తర్వాత నితిన్ వచ్చి సాంగ్ ఫైనల్ చేశామని చెప్పాడని, తాను చేయలేనని చెప్పినా నితిన్ వినలేదని, తన కోసమే ఆ స్పెషల్ సాంగ్ చేశానని గుత్తా చెప్పారు. తాను ఆ సాంగ్ చేయడం వల్ల నేషనల్ మీడియాలో కూడా ఆర్టికల్స్ వచ్చాయని, ఫలితంగా సినిమాకు మంచి ప్రమోషన్ జరిగిందని, నితిన్ కూడా నీ వల్లే తమ సినిమాకు నేషనల్ మీడియాలో ప్రమోషన్స్ జరుగుతున్నాయని అనేవాడని, ఆ సాంగ్ వల్ల జరిగిన మంచేదైనా ఉందంటే నితిన్ కు హిట్ దక్కడమేనని, ఇప్పుడు దాని గురించి మాట్లాడాలంటేనే చాలా ఇబ్బందిగా ఉందని గుత్తా జ్వాలా చెప్పారు.


# దేవీ సంస్కారం గురించి హరీష్ శంకర్ ట్వీట్!

ఇండస్ట్రీలో కొన్ని కాంబినేషన్లకు ప్రత్యేక క్రేజ్ ఉంటుంది. ఆ కాంబినేషన్లు హీరో- హీరోయిన్‌ది కావొచ్చు, హీరో- డైరెక్టర్ అవొచ్చు, డైరెక్టర్- మ్యూజిక్ డైరెక్టర్ అవొచ్చు. సినిమాల ఫలితాలను పక్కన పెడితే వారి కాంబోలో సినిమా వస్తుందంటే చాలు అనౌన్స్‌మెంట్‌తోనే ఆ సినిమాలకు క్రేజ్ అమాంతం పెరిగిపోతుంటుంది. అలాంటి ఓ కాంబినేషన్ డైరెక్టర్ హరీష్ శంకర్- మ్యూజిక్ డైరెక్టర్ దేవీ శ్రీ ప్రసాద్‌ది. వీరిద్దరిదీ సూపర్ హిట్ కాంబినేషన్. వీరిద్దరి కాంబోలో వచ్చిన గబ్బర్ సింగ్ మూవీ ఒక్కటి చాలు వీరి కాంబో గురించి చెప్పడానికి. గబ్బర్ సింగ్ తర్వాత వీరిద్దరి కలయికలో వచ్చిన దువ్వాడ జగన్నాథం సినిమా కూడా మ్యూజికల్ గా మంచి హిట్ సాధించింది.! గబ్బర్ సింగ్, డీజే తర్వాత హరీష్ శంకర్ చేసిన గద్దలకొండ గణేష్ సినిమాకు కూడా దేవీ శ్రీ ప్రసాద్‌నే మ్యూజిక్ డైరెక్టర్ గా అనుకుని, అఫీషియల్ గా అనౌన్స్ కూడా చేశారు. కానీ చివరకు ఆ సినిమా నుంచి దేవీ తప్పుకున్నాడు. ఉన్నట్టుండి గద్దలకొండ గణేష్ సినిమా నుంచి తప్పుకోవడానికి గల కారణాన్ని దేవీ రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. గద్దలకొండ గణేష్ కోసం తనను మ్యూజిక్ డైరెక్టర్ గా అనుకుని హరీష్ నెరేషన్ కూడా ఇచ్చారని, ఈ సినిమా చేసేద్దాం అనుకునేలోగా సర్‌జీ.. ఇందులో వెల్లువొచ్చె గోదారమ్మ సాంగ్ ను రీమిక్స్ చేద్దామనుకుంటున్నానని చెప్పారని, కానీ తాను రీమిక్స్ పాటలు చేయకూడదనే రూల్ పెట్టుకున్నానని దేవీ తెలిపాడు. హరీష్ తనను ఎంత కన్విన్స్ చేద్దామనుకున్నా దానికి తాను ఒప్పుకోకపోవడంతో, చివరకు హరీషే కాంప్రమైజ్ అయి రీమిక్స్ సాంగ్ ను తీసేద్దామనుకున్నారని కానీ దానికి తాను ఒప్పుకోలేదని దేవీ తెలిపాడు. గతంలో హరీష్ ను కూడా ఈ ప్రశ్న అడిగారని, దానికి రీమిక్స్ చేయడం ఆయనకు ఇష్టముండదని, అందుకే ఆ ప్రాజెక్ట్ చేయలేకపోయాడని చాలా హుందాగా చెప్పారని, ఆయన చెప్పిన విధానం ఎంతో నచ్చి వెంటనే సర్ జీ కి ఐ లవ్ యూ చెప్పానని గుర్తు చేసుకున్నాడు దేవీ. దేవీ మాట్లాడిన ఈ విషయాన్ని హరీష్ తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ గుర్తింపు కోసం, క్రేజ్ కోసం ఏదైనా మాట్లాడే ఈ రోజుల్లో గుర్తుంచుకుని మరీ మీరు ఇలా మాట్లాడటం మీ గొప్పతనమని, మీ మ్యూజిక్ గురించే కాకుండా మీ సంస్కారం గురించి కూడా అందరూ మాట్లాడుకునేలా చేశారని రాసుకొచ్చాడు.



# గౌతమ్ మీనన్ కి ఆ స్టార్ హీరో ఛాన్స్!

డైరెక్టర్ గా గౌతమ్ మీనన్ కి సరైన సక్సస్ పడి చాలా కాలమవుతోన్న సంగతి తెలిసిందే. చివరికి డైరెక్ట్ చేసిన సినిమా కూడా రిలీజ్ చేయలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో కొంత కాలంగా నటుడిగా కొనసా గుతున్నారు. డైరెక్షన్ పక్కన బెట్టి ఇతర స్టార్ హీరోల చిత్రాల్లో కీలక పాత్రలు పోషిస్తున్నారు. అయితే మలయాళం, తమిళ్ లో మాత్రం సినిమాలు చేస్తున్నా? అవి పెద్దగా వెలుగులోకి రావడం లేదు. ఈ నేపథ్యంలో గౌతమ్ మీనన్ స్టార్ హీరో కార్తీ లిఫ్ట్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాడు. ఇటీవలే కార్తీకి గౌతమ్ మీనన్ స్టోరీ వినిపించినట్లు సమాచారం. నచ్చడంతో ఆయన కూడా ఒకే చేసాడుట. అయితే ఇది గౌతమ్ మీనన్ సొంత కథ కాదు. జయమోహన్ ఈ చిత్రానికి స్టోరీ, స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. మరి ఈ సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందన్నది చూడాలి. కానీ గౌతవ్ం కిది మంచి కంబ్యాక్ అయ్యే అవకాశమే. దర్శకుడిగా ఒకప్పుడు ఓ వెలుగు వెలిగిన గౌతమ్ లవ్ స్టోరీలకు ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఉంది. మళ్లీ మునుపటిలో క్రేజీ డైరెక్టర్ గా మారాలంటే సక్సెస్ ఒక్కటే మార్గం. మరి కార్తీ ఇచ్చిన అవకాశాన్ని ఎంత వరకూ సద్వినియోగం చేసుకుంటాడో చూడాలి. అయితే ఈ సినిమా ఎప్పుడు ప్రారంభమ వుతుందన్నది తెలియాలి. ప్రస్తుతానికి కార్తీ చేతిలో చాలా ప్రాజెక్ట్ లున్నాయి. ప్రస్తుతం 'సర్దార్ 2' లో నటిస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. త్వరలోనే 'ఖైదీ -2' చిత్రీకరణ మొదల వుతుంది. అలాగే సముద్ర దొంగల కథతో ఓ పీరియాడిక్ సినిమాకి కూడా కమిట్ అయ్యాడు. దీనికి తమిళ దర్శకుడే పని చేస్తున్నాడు.



మరోవైపు 'కర్ణన్' ఫేం మారిసెల్వరాజ్ దర్శకత్వంలో ఓ సినిమా చేయాలి. ఈ సినిమా స్టోరీ డిస్కషన్స్ ఇప్పటికే పూర్తయ్యాయి. మరి ఇంత హెక్టిక్ షెడ్యూల్ నడుమ గౌతమ్ మీనన్ కి డేట్లు ఎలా కేటాయిస్తాడో చూడాలి.

# మురికి కాలువల్లోకి మిషన్ భగీరథ నీళ్లు

- లీకులు సరి చేయరు... మరమ్మతుల ఊసు లేదు
- సిబ్బంది నిర్లక్ష్యం అధికారుల పట్టింపు లేని తనం
- రోజు గంటల తరబడి వేల లీటర్ల నీరు వృధా
- నీటి వృధా అరికట్టకపోతే వేసవి కష్టాలు తప్పవు
- జిల్లా కేంద్రంలో ఎక్కడైనా ఇదే కథ

పెద్దపల్లి మార్చి 15,)మంచి లక్ష్యంతో ప్రతిష్టత్మాకంగా మొదలైన మిషన్ భగీరథ ఇంటింటికి నల్లా నీరు పెద్దపల్లి జిల్లాతో పాటు పెద్దపల్లిలో నిర్వహణ లోపం, అసంపూర్తి పనులు, కాంట్రాక్టర్ల అవినీతి, అధికారుల పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యంతో ఇప్పటికి అబాసు పాలవుతూనే ఉన్నది. పెద్దపల్లి పట్టణంలో మిషన్ భగీరథ నీటి సరఫరా, పర్యవేక్షణ అధికారం మున్సిపల్ కమిషనర్ అధీనం లో ఉన్నది. మున్సిపల్ లో 36 వార్డులు ఉండగా నీటి సరఫరా నీటి సరఫరాను ప్రతి వార్డులోని ఆయా గల్లీలకు రోజు వారి పద్ధతిలో వదులుతున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా, అసలు సమస్య నిత్యం కొన్ని వేల లీటర్లు వృధాగా పోతూనే ఉన్నాయి. కాంట్రాక్టర్లు పంపుల బిగింపు సరిగా చేయక పోవడం, దానికి తోడు నీటి అవసరం లేని వాళ్ళకు కూడా పైపులు బిగించారు. దీంతో పలు వార్డుల్లో ప్రజలు నీటి లీకేజి సమస్యలతో ఇబ్బందులు పడుతుండగా, నీటి అవసరం లేని వాళ్ళు మాత్రం సదరు భగీరథ మంచినీటిని మురికి కాలువలు, సెప్టిక్ ట్యాంక్ ల్లోకి వదిలి పెడుతున్నారు. దీంతో పలు వార్డుల్లో రోజు కొన్ని వేల లీటర్లు మంచి నీరు వృధాగా పోతున్నాయి. ఇక నీటిని వదిలే సిబ్బంది సమయ పాలన లేకపోవడం మరి దారుణం. నీటిని వదిలితే సుమారు రెండు గంటల వరకు కూడా నీరు వృధాగా పోతున్నా పట్టించుకోరు. తమ డ్యూటీ వదలడం, నిలిపి వేయడం మాత్రమే అంటున్నారు. అధికారులు పర్యవేక్షణ చేయాల్సి ఉన్నా వారి జాడ ఎక్కడ కానరావడం లేదు. ఇలా ప్రతి నిత్యం 36 వార్డుల్లో కొన్ని వేల లీటర్లు నీరు వృధాగా పోతున్నా నివారణ చర్యలు శూన్యం. అసలే ఎండా కాలం ఇంకా రెండు నెలలు బానుని తీవ్రత పెరుగు తున్నది. నీటి కష్టాలు కొన్ని ప్రాంతాల్లో ప్రారంభమైనా, ఇక్కడి మున్సిపల్ అధికారులకు మాత్రం విధి నిర్వహణ మరిచిపోయినట్లు ఉన్నారు. దీనికి తోడు ప్రతి వార్డులో నీటి లికేజీలు దర్శనమిస్తున్నాయి. అక్కడక్కడ మరమ్మతులు చేసినా అవి లాంటి ఫలితాలు ఇవ్వకపోగా భారీ ఎత్తున నీటి లీకేజిలతో చిన్నపాటి కాలువలు తలపిస్తున్నాయి. ప్రతినిత్యం పట్టణంలో తిరిగే అధికారులకు ఈ దృశ్యాలు ఎందుకు కనిపించడం లేదో అర్ధం కానీ ప్రశ్న. జిల్లా అధికారుల సమీక్షలు కూడా వీరి నిర్లక్ష్యంతో వృధా ప్రయాసే అవుతున్నది. పట్టణంలోని అమర్ నగర్, సుభాష్ నగర్, జెండా చౌరస్తా గల్లీ, తెనుగువాడ ఇలా చెప్పుకుంటూ పోతే ఏ వార్డు పరిశీలించిన ఇదే తంతు కొనసాగుతున్నది. ఆలాగే రోడ్డు మీద చాలా మంది భగీరథ నీరును వాహనాలు శుభ్రం చేసుకోవడం తదితర పనులకు వినియోగించు కోవడం కూడా జరుగుతున్నది. ప్రజలకు తాగునీటి కష్టాలు తీర్చేలా కొన్ని కోట్ల వ్యయంతో బృహత్తార పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంటే, అధికారుల నిర్లక్ష్యం మూలంగా వృధా అవుతున్నది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, నీటి వృధాను, లీకేజిలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు. వేసవి నీటి కష్టాలు రాకముందే మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## బాల్కొండలో 31 వేల మంది రైతులకు రుణమాఫీ కాలేదు : బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల



హైదరాబాద్, తెలంగాణ అసెంబ్లీలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల మధ్య వాడీవేడి చర్చ జరుగుతోంది. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సంబంధించిన చర్చలో పాల్గొన్న బీఆర్ఎస్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి.. ప్రభుత్వం చెబుతున్నట్టుగా రాష్ట్రంలో ఎక్కడా పూర్తి రుణమాఫీ కాలేదని అన్నారు. దీనికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందిస్తూ తాము పూర్తిస్థాయిలో రుణమాఫీ చేశామని, లెక్కలతో సహా వెల్లడిస్తామని చెప్పారు.ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గం అంశాన్ని భట్టి ప్రస్తావించారు. బాల్కొండలో కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ అయ్యిందన్నారు. దీనిపై బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తన నియోకవర్గంలో మొత్తం 51 వేల మంది రైతులకు రుణమాఫీ జరగాల్సి ఉంటే కేవలం 20 వేల మందికే రుణాలు మాఫీ చేశారని చెప్పారు. ఇంకా 31 వేల మందికి రుణమాఫీ కాలేదని అన్నారు. అంతేగాక బీఆర్ఎస్ హయాంలో రెండు విడతల్లో చేసిన రుణమాఫీ కంటే ఇప్పటి కాంగ్రెస్ సర్కారు చేసిన రుణమాఫీ చాలా తక్కువగా ఉందని విమర్శించారు. నేను చెప్పింది అవాస్తవమైతే చర్చకు ఇచ్చే సమాధానంలో ఆ విషయాన్ని ప్రస్తావించాలని అన్నారు.రుణమాఫీ అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయడంతో కాంగ్రెస్ సభ్యులు ఎదురుదాడికి దిగారు. మీ హయాంలో ఏం చేశారని ప్రశ్నంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ తీరును వేముల ఎద్దేవా చేశారు. మేం ఏం చేశామనేది గతమని, మీరేం చేస్తున్నారో చెబుతుంటే మా మీద ఏడవడం దేనికని ప్రశ్నించారు. మీరు అధికారంలోకి వచ్చి 17 నెలలు పూర్తయ్యిందని, 17 నెలలుగా మా మీద ఏడుస్తూనే ఉన్నారని, ఇంకెన్నాళ్లు ఏడుస్తారని..? వ్యంగ్యంగా ప్రశ్నించారు.

## ఇండస్‌ఇంద్ బ్యాంకు డిపాజిటర్లు ఆందోళనకు గురికావొద్దు: ఆర్బీఐ

ముంబై: ఇండస్‌ఇంద్ బ్యాంకు ఆర్థిక పరిస్థితిపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంతృప్తి వ్యక్తం చేసింది. బ్యాంకు డిపాజిటర్లు ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఇవాళ ఆర్బీఐ ఓ ప్రకటన విడుదల చేసింది. ఇండస్‌ఇంద్ బ్యాంకు వద్ద మూలధనం సమృద్ధిగా ఉందని, ఆర్థికంగా ఆ బ్యాంకు స్థిరంగా ఉన్నట్లు పేర్కొన్నది. బ్యాంకుకు చెందిన క్యాపిటల్ అడిక్వసీ రేషియో 16.46 వద్ద, లిక్విడిటీ కవరేజ్ రేషియో 113 శాతం వద్ద ఉన్నట్లు ఆర్బీఐ తెలిపింది. ఇటీవల ఆ బ్యాంకులో జరిగిన అకౌంటింగ్ అవకతవకలను పరిశీలించినట్లు ఆర్బీఐ పేర్కొన్నది. ఎక్స్‌టర్నల్ ఆడి?ట్స్ నిర్వహించినట్లు చెప్పింది.

# వరంగల్ లో కిలాడీ లేడీ

## స్కూల్ అమ్మాయిలే టార్గెట్

వరంగల్ మార్చి 15,పాఠశాల బాలికలే టార్గెట్ గా ఓ ముఠా అరాచకాలకు పాల్పడుతుంది. బాలికలను కిడ్నాప్ చేసి ఆ తరువాత వారికి చాక్లెట్ల రూపంలో డ్రగ్స్ ఇచ్చి, మానవ మృగాల చేతుల్లో పెట్టి ఆ చిన్నారుల జీవితాలను చిదిమేస్తున్నారు. అయితే, ఆ కిలాడీ లేడీ ముఠా భాగోతం వరంగల్ లో వెలుగు చూసింది. మిల్స్ కాలనీ పోలీసులు ముఠాలోని ప్రధాన నిందితురాలిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.వరంగల్ మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్ పరిధిలో రెండు రోజుల క్రితం ఓ బాలిక కనిపించకుండా పోయింది. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే ఇంటికి చేరుకున్న బాలికను ఆరా తీయగా తనను ఓ మహిళ కిడ్నాప్ చేసి తీసుకెళ్లిందని, ఆ తరువాత తనకేం జరిగిందో తెలియదని, స్పృహలోకి వచ్చాక వదిలేసి వెళ్లారని చెప్పింది. బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించగా డ్రగ్స్ ఇచ్చినట్లుగా తేలినట్లు సమాచారం. ఆ బాలిక చెప్పిన వివరాలు, ఆనవాళ్లు ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో మిల్స్ కాలనీ పోలీసులు యువతితో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకొని పలు కోణాల్లో కూపీ లాగుతున్నట్లు తెలుస్తోందిహనుమకొండ జిల్లా దామెర మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళ వరంగల్, మిల్స్ కాలనీ పరిధిలో నివాసముంటోంది. డ్రగ్స్ కు బానిసైన ఆ లేడీ, తనతోపాటు డ్రగ్స్ కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ఓ ముఠాగా ఏర్పడింది. పాఠశాల బాలికలే లక్ష్యంగా ఈ కిలాడీ లేడీ వరంగల్ లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహిస్తుంది. పాఠశాలకు వెళ్లివచ్చే సమయాల్లో ఎంపిక చేసుకున్న బాలికలతో మాటలు కలిపి వారికి దగ్గరవుతుంది. ఆ తరువాత బాలికలను కిడ్నాప్ చేస్తోందికిడ్నాప్ చేసిన బాలికలకు మత్తు పదార్థాలు ఇచ్చి అప్పటికే తన గ్యాంగ్ కు టచ్ లో ఉన్న కస్టమర్లకు అప్పగిస్తోంది. బాలికలు పూర్తిగా స్పృహలోకి రాగానే సదరు కిలాడీ లేడీ గ్యాంగ్ వారిని ఎక్కడ నుంచి తీసుకొస్తుందో అక్కడి వదిలేసి వెళ్లిపోతారు. ఈ ముఠా దాదాపు ఏడాదిన్నరగా ఇలాంటి పనులు చేస్తున్నట్లు తెలుస్తోంది. కిడ్నాప్ చేసిన బాలికలను ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు పక్కజిల్లాలకు కూడా తరలించినట్టు సమాచారం. అయితే, కిలాడీ లేడీ గ్యాంగ్ వ్యవహారంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలని బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా



బాన్సువాడ : ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెన్షన్ చేయడం రాజ్యాంగానికి విరుద్ధమని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ అన్నారు. బీఆర్ఎస్ గౌరవ అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు బాన్సువాడ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ శ్రేణులు శనివారం ధర్నా నిర్వహించి అంబేద్కర్‌చిత్రపటానికి అందజేశారు. ఈ సందర్భంగా జుబేర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీ ఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయం లో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కారని, 15 నెలల్లో ప్రజలకు ఒరుగబెట్టింది ఏమీ లేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన పెన్షన్ పెంపు హామీపై ప్రభుత్వాన్ని నిలదీస్తే జగదీష్ రెడ్డిని అన్యాయంగా సస్పెన్షన్ చేశారని ఆరోపించారు.కల్యాణ లక్ష్మి ద్వారా లక్ష నగదులో పాటు తులం బంగారం ఇస్తామన్నా హామీని ఎందుకు నెరవేర్చడం లేదని దుయ్యబట్టారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి , కేసీఆర్ పై చేసిన అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు అన్నారు. కేసీఆర్ (అప్పులు చేశారని లెక్కలు చూపుతున్నారని, తెచ్చిన అప్పులతో ప్రజా సంక్షేమం కోసం ఖర్చు చేశామని వెల్లడించారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, మిషన్ కాకతీయ పథకంలో చెరువుల పునరుద్ధరణ , పంట పొలాలకు సాగు నీరు , కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని పేర్కొన్నారు15 నెలల కాలంలో నే కాంగ్రెస్ ప్రభుత్వం లక్షా 50 వేల కోట్ల అప్పులు చేసిజేబులు నింపుకున్నదని ఆరోపించారు. జగదీష్ రెడ్డి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు మోచి గణేష్ , సాయిబాబా, గౌస్, చాకలి మహేష్, సాయిలు, మౌలా, సద్దాం, శివసూరి, రమేష్ యాదవ్, శంకర్, తదితరులు ఉన్నారు.

# అప్పుడు ఆయన పుట్టి ఉండరు.. పవన్ కల్యాణ్‌పై డీఎంకే నేతల విమర్శలు



న్యూఢిల్లీ: త్రిభాషా విధానం అమలు విషయంలో కేంద్రం, తమిళనాడు ప్రభుత్వం మధ్య గత కొన్ని రోజులుగా వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ వివాదంపై ప్రముఖ నటుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చకు దారితీస్తున్నారు. త్రిభాషా సూత్రంపై డీఎంకే తీరును పవన్ ఆక్షేపించారు. దక్షిణాదిపై హిందీని రుద్దుతున్నారంటూ మాట్లాడుతున్నప్పుడు.. తమిళ సినిమాల్ని హిందీలో డబ్బింగ్ ఎందుకు చేస్తున్నారంటూ ప్రశ్నించారు. పవన్ వ్యాఖ్యలపై తమిళనాడు డీఎంకే ప్రభుత్వం తాజాగా స్పందించింది.ఈ మేరకు డీఎంకే అధికార ప్రతినిధి డాక్టర్ సయ్యద్ హాఫీజుల్లా వివరణ ఇచ్చారు. భాషా విధానంపై తమిళనాడు వైఖరిని పవన్ తప్పుగా అర్థం చేసుకున్నారని వ్యాఖ్యానించారు. వ్యక్తిగతంగా హిందీ లేదా మరే ఇతర భాషలు నేర్చుకోవడాన్ని తాము అడ్డుకోవడం లేదన్నారు. ప్రజలపై హిందీ లేదా మరే ఇతర భాషను బలవంతంగా రుద్దడాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. తమిళనాడు సుదీర్ఘ కాలంగా హిందీకి బలవంతపు ప్రాధాన్యత ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తోందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం ఎన్ఈపీ, పీఎం శ్రీస్కూల్స్ వంటి విధానాలతో రాష్ట్ర ప్రజలపై బలవంతంగా హిందీ భాషను రుద్దుతోందన్నారు.ఇక పవన్ వ్యాఖ్యలపై డీఎంకే సీనియర్ నేత టీకేఎస్ ఎళన్‌గోవన్ మాట్లాడుతూ.. 'తమిళనాడు భాషా విధానం చాలా కాలంగా స్థిరంగా ఉంది. 1938 నుంచే తమిళనాడు హిందీకి వ్యతిరేకంగా పోరాడుతోంది. ద్విభాషా విధానాన్నే అమలు చేస్తామని 1968లో రాష్ట్ర అసెంబ్లీలో చట్టాన్ని కూడా ఆమోదించుకున్నాం. విద్యా నిపుణుల సలహాలు, సూచనల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఆ బిల్లు పాస్ అయినప్పటికీ పవన్ కల్యాణ్ పుట్టి ఉండరు. తమిళ రాజకీయాలపై ఆయనకు అవగాహన లేకపోయి ఉండొచ్చు' అని విమర్శించారు.పిఠాపురంలో శుక్రవారం నిర్వహించిన సభలో జనసేనాని పవన్ కళ్యాణ్ పలు విషయాల గురించి మాట్లాడారు. ఈ క్రమంలోనే తమిళనాట హిందీని తమపై రుద్దుతున్నారని హడావిడి చేస్తున్న కొందరి గురించి కామెంట్స్ చేశారు. అంటే పరోక్షంగా తమిళనాడు అంశాన్ని ప్రస్తావించారు. అన్ని దేశ భాషలే కదా. తమిళనాడులో హిందీ వద్దని అనడం ఎంత వరకు కరెక్ట్. మరి తమిళ సినిమాలను హిందీలోకి అనువదించకండి.. హిందీవాళ్ల డబ్బులు కావాలి.. కానీ హిందీ భాష వద్దంటే ఎలా? మనం భాషలను ద్వేషించాల్సిన అవసరం లేదు. దేశానికి తమిళం సహా బహుళ భాషలు కావాలి.. బహుభాషలే దేశానికి మంచిది అంటూ పవన్ కళ్యాణ్ కామెంట్ చేశారు.అంతేకాదు తమిళనాడులో సంస్కృతాన్ని తిడుతున్నారు. దక్షిణాదిపై హిందీని రుద్దుతున్నారంటూ మాట్లాడుతున్నారు. ఏ రాష్ట్రంలో అయిన ముస్లింలు అరబిక్‌లోనే ప్రార్థిస్తారు. కానీ ఎన్నడూ ఆ భాష తమకొద్దని అనలేదు. హిందువులు మాత్రం దేవాలయాలలో సంస్కృత మంత్రాలు చదవొద్దని చెబుతుంటారు. ముస్లింలని చూసి హిందువులు చాలా నేర్చుకోవాలి. రూపాయి సింబల్ మార్చేసి తమిళ భాషలో పెట్టుకోవటం ఏంటి? వివేకం, ఆలోచన ఉండొద్దా అన్నారు పవన్ కళ్యాణ్. ఉత్తరాది వాళ్లు తెల్లగా ఉంటారు. మేం దక్షిణాది వాళ్లం నల్లగా ఉంటామనే మాటలతో దేశాన్ని విచ్ఛిన్నం చేయకండి. దక్షిణాదికి చెందిన సెంగోల్.. ఉత్తరాదిన ఉన్న పార్లమెంట్‌లో ఉంది. దీని అర్థం వైరుధ్యమొస్తే విడిపోవాలని కాదు. కలిసి పరిష్కారం వెతుక్కోవాలని. విధ్వంసం చాలా తేలిక. నిర్మించటమే కష్టం అని పవన్ అన్నారు.

# నిజామాబాద్ నగరంలో గంజాయి విక్రయిస్తున్న యువకుడి అరెస్టు



వినాయక్ నగర్ : నిజామాబాద్ నగరంలో గంజాయిని విక్రయిస్తున్న యువకుడిని పోలీసులు పట్టుకుని 230 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు నగర సీఐ శ్రీనివాస రాజ్ వెల్లడించారు. సీపీ సాయి చైతన్య ఆదేశాల మేరకు రాత్రి సుభాష్‌నగర్‌లోని ఎన్జీవోఎస్ కాలనీలో గంజాయి అమ్ముతున్నారనే సమాచారంతో 3వ టౌన్ ఎస్సై హరిబాబు,సిబ్బంది నిర్మల్ జిల్లా గాజుల నర్సాపూర్ ప్రాంతానికి చెందిన కోడె సంపత్ అనే యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. యువకుని వద్ద 230 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.మహారాష్ట్రలోని నాందేడ్ ప్రాంతం నుంచి గంజాయిని తీసుకొచ్చి నిజామాబాద్‌లో విక్రయిస్తున్నాడని తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. గంజాయి డ్రగ్స్ సేవించే వారిపై, క్రయ, విక్రయాలు జరిపే వారిపై నిఘా ఉంచామని వివరించారు. ప్రజలు కూడా తమ పిల్లల, కుటుంబ సభ్యుల ప్రవర్తన కదలికలను గమనించి ఏమైనా తేడా ఉంటే జాగ్రత్త వహించాలని కోరారు.


## ఆయిల్‌పామ్ తోటకు నీటి కొరత.. ట్యాంకర్ల ద్వారా సరఫరా



ఆత్మకూరు.ఎస్, మార్చి 15 : సూర్యాపేట జిల్లా ఆత్మకూరు.ఎస్ మండలం శెట్టిగూడెం గ్రామానికి చెందిన రైతు బీరెల్లి రామిరెడ్డి ఐదు ఎకరాల్లో ఆయిల్‌పామ్ తోట సాగు చేస్తున్నాడు. గత రెండు సంవత్సరాలుగా తోటకు నీళ్లు పుష్కలంగా అందేవి. మండలంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ఎక్కడ చూసినా నీళ్లు పుష్కలంగా ఉండేవి. ఏ కుంట, చెరువు చూసినా జలకళే. ఇప్పుడు కనీసం యాసంగి పంటకు నీళ్ల లేక రైతులు అల్లాడుతున్నారు. ఈ క్రమంలో తోట నీటి కొరతను ఎదుర్కొంటుంది. దాంతో రైతు రామిరెడ్డి పొలంలో దాదాపు 6 బోర్లు వేశాడు. అయినా ఏ ఒక్క దానిలో కూడా చుక్క నీరు పడలేదు.నీటి కొరతతో తోట వాడుముఖం పడుతుండడంతో తట్టుకోలేని రైతు ట్యాంకర్ ద్వారా తోటకు నీటి సరఫరా చేస్తూ మొక్కలను బ్రతికించుకుంటున్నాడు. రోజుకి మూడు ట్యాంకర్ల చొప్పున తోటకు నీళ్లందిస్తున్నాడు. ఒక్క రోజుకు రూ. 3 వేలు ఖర్చు అవుతున్నట్లు రైతు తెలిపాడు. ఇలా అప్పులు చేసి తోటను ఎన్ని రోజులు కాపాడుకోవాలో తెలియడం లేదని రామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. ఇకనైనా ప్రభుత్వం కళ్లు తెరిచి సాగు నీళ్లు వదిలి అన్నదాతను ఆదుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు.

## ఓటరు-ఆధార్ కార్డు సీడింగ్‌పై సీఈసీ చర్చలు

న్యూఢిల్లీ: ఓటరు ఐడీల్లో అవకతవకలు జరుగుతున్నట్లు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆ సమస్యను పరిష్కరించేందుకు భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్‌కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేటివ్ సెక్రటరీతో పాటు యూఐడీఏఐ సీఈవోతో భేటీకానున్నారు. ఓటరు ఐడెంటిటీ కార్డును.. ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాలన్న అంశంపై చీఫ్ ఎలక్షన్ కమిషనర్ నిర్ణయం తీసుకోనున్నారు.ఎలక్టోరల్ డేటాలో జరుగుతున్న అక్రమాలకు చెక్ పెట్టే ఆలోచనతో ఓటరు-ఆధార్ కార్డు సీడింగ్ గురించి చర్చించనున్నారు. అయితే వాలంటరీ పద్ధతిలో ఆధార్ డేటాబేస్‌తో ఓటరు ఐడీలను సీడింగ్ చేసే అవకాశం ఇప్పటికే ఉన్నది. కానీ అక్రమాలు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో.. ఈ ప్రక్రియను కచ్చితంగా పాటించే రీతిలో చర్యలు చేపడుతున్నారు. ఉడాయ్ సీఈవోను కూడా చీఫ్ ఎన్నికల అధికారి ఈ అంశంపై కలవనున్నారు.ఇటీవల ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో .. ఓటరు రోల్స్‌లో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు బీజేపీ ఓటర్ జాబితాలను మార్చేసినట్లు ఆమ్ ఆద్మీ ఆరోపించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటర్ల జాబితా నుంచి పేర్లను ఈసీఐ తొలగించినట్లు కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది.



# శివ కళ్యాణ మహోత్సవం ఘనంగా ప్రారంభం

భద్రాద్రి కొత్తగూడెం(విజయ సారథి):మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రం పోలంపల్లి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు శివ కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మూతి వీరభద్రం మహోత్సవ విశేషాలను తెలియజేస్తూ, ఈ మహోత్సవం భక్తులకు దైవానుగ్రహం పొందేందుకు విశేషమైన అవకాశమని తెలిపారు. మహోత్సవ విశేషాలుమహోత్సవ తొలి రోజు స్వామివారికి శుద్ధి కార్యక్రమాలు, గణపతి హోమం, రుద్రాభిషేకం, లక్షార్చన వంటి పవిత్ర క్రతువులు ఘనంగా నిర్వహించబడతాయి. భక్తుల కోరిక మేరకు ప్రత్యేక దర్శనం, కలశ స్థాపన, వేద పారాయణం వంటి కార్యక్రమాలు కూడా శాస్త్రోక్తంగా జరగనున్నాయి.రథసేవ15వ తేదీ సాయంత్రం 6:45 గంటలకు స్వామివారిని విశేషంగా అలంకరించి రథసేవను వైభవంగా నిర్వహించనున్నారు. గ్రామ వీధుల్లో స్వామివారి రథాన్ని శోభాయాత్రగా ఊరేగించనున్నారు. ఈ పవిత్ర ఘట్టంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని పూజారి కోరారు.కుంకుమ పూజ16వ తేదీ ఉదయం 10:26 గంటలకు అమ్మవారికి కుంకుమ పూజ శాస్త్రోక్తంగా నిర్వహించబడుతుంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని పూజారి ఆహ్వానం పలికారు.అగ్నిగుండం ఉ అన్నదానంఅదే రోజు సాయంత్రం 3:32 గంటలకు భక్తులకు భోజన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. అనంతరం సాయంత్రం 6:50 గంటలకు స్వామివారి మహిమను చాటే పవిత్ర అగ్నిగుండం కార్యక్రమం నిర్వహించనున్నారు. స్వామివారి శక్తి పరాకాష్టగా ప్రసిద్ధి గాంచిన ఈ అగ్నిగుండం కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులవ్వాలని పూజారి ఆకాంక్షించారు.మహోత్సవం ముగింపు సందర్భంగా భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. భక్తజనులకు ఆధ్యాత్మికంగా తృప్తి కలిగేలా ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు సమిష్టిగా ఏర్పాట్లు చేస్తున్నారు."హర హర మహాదేవ్... శంభో శంకరా!"ఈ మహామంగళోత్సవంలో పాల్గొని భక్తులందరూ స్వామివారి అనుగ్రహంతో సంపూర్ణ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, ఆనందాలు పొందాలని ఆలయ పూజారి మూతి వీరభద్రం ప్రార్థించారు.



# శివ కళ్యాణ మహోత్సవం ఘనంగా ముగిసింది





భద్రాద్రి కొత్తగూడెం(విజయ సారథి):పోలంపల్లి గ్రామంలో వెలసిన శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన శివ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ముగిసింది. ఆలయ ప్రధాన పూజారి మూతి వీరభద్రం గారి నేతృత్వంలో ఈ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ నెల 14వ తేదీన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి అభిషేకం, ఆలయ ఆవరణలో హోమం, ప్రత్యేక అర్చనలు భక్తులను ఆధ్యాత్మిక పరిమళంలో ముంచెత్తాయి. అనంతరం వీరభద్ర స్వామి, భద్రకాళి అమ్మవారి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందారు.తదుపరి రోజు అయిన 15వ తేదీన రథసేవ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. స్వామివారి ప్రతిమను సుందరంగా అలంకరించి గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు పుష్పాలు చల్లుతూ, భక్తి గీతాలు ఆలపిస్తూ రథసేవలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అదే రోజు సాయంత్రం భద్రకాళి అమ్మవారి కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాలన్నీ బ్రహ్మశ్రీ మద్దోజు అశోక్ చార్యులు, ఆలయ ప్రధాన పూజారి మూతి వీరభద్రం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.దేవస్థానం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా కృషి చేశారు.

# మహిళల సౌకర్యార్థం పింక్ టాయిలెట్స్



శ్రీకాకుళం(విజయ సారథి):శ్రీకాకుళం పట్టణంలోని డే అండ్ నైట్ జంక్షన్ వద్ద, ఏడు రోడ్ల జంక్షన్ వద్ద ఉన్న జిల్లా గ్రంథాలయంలో , ఉమెన్స్ కాలేజీలో పింక్ టాయిలెట్లు ఏర్పాటుకు శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మా ట్లాడుతూ పబ్లిక్ ప్రాంతాల్లో మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా టాయిలెట్ ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా జిల్లా గ్రంధాలయం వద్ద వివిధ ప్రాంతాల నుంచి ఈ కార్యాలయానికి సమాచారం కోసం వస్తుండడం వల్ల వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ టాయిలెట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఉమెన్స్ కాలేజీలో మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసే దిశగా ఈ టాయిలెట్స్ నిర్మాణం జరుగుతాయని తెలిపారు. ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పన దిశగా పనిచేస్తుందని, తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రాలయం ను ప్లాస్టిక్ రహిత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుదాం.

-వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య

మంత్రాలయం(విజయం సారథి):మంత్రాలయం ను ప్లాస్టిక్ రహిత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుదామని వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ప్రజలను కోరారు. శనివారం శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛ మంత్రాలయం నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని ఎంటిఆర్ షాపింగ్ కాంప్లెక్స్ వరుస లో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్వాహకులతో కలసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ఉందని గ్రామంలోని ప్రతి ఒక్కరూ పొడి చెత్తను తడి చెత్తను వేరు వేరుగా చేసి గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి వేసి సహకరించాలని కోరారు. చెత్తను తమ డస్ట్ బిన్ లో వేసి తీసి పెట్టుకోవాలని పరిశుభ్రతకు ఎప్పటికప్పుడు సహకరించి స్వచ్ఛత కలిగిన మంత్రాలయం పుణ్యక్షేత్రంగా తీర్చి దిద్దే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగరాజు సచివాలయ ఉద్యోగులు వెల్ఫేర్ అసిస్టెంట్ అనిత ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివ ఎన్ ఆర్ ఇజియస్ టిఎ కృష్ణ పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం



తిరుపతి(విజయ సారథి):గ్రేట్ విజన్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో జరిగింది దీనికి అధ్యక్షత సంస్థ అధ్యక్షులు డాక్టర్ జి వి ఎస్ బాబు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కవిత రాణి మరియు ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు ఏ దేశానికైనా ఆర్థిక ప్రగతికి వినియోగదారుడు వెన్నెముకతో సమానం. కాబట్టి వినియోగదారుడు తనకున్న హక్కులు తెలుసుకొని 1986 చట్టం ప్రకారం తనకు పరీక్షించుకోవాలని ఉద్దేశంతో ప్రపంచ వినియోగదరులు అభివృద్ధి కోసం ఏర్పడింది కానీ ఇప్పుడు ఆధునీకరించబడినటువంటి 2019 చట్టం ప్రకారము వినియోగదారులు తమకున్న హక్కులు దాంతోపాటు నష్టపరిహారం పొందే హక్కు వినియోగదాని యొక్క బాధలు వినే హక్కు మనం ఉన్నవి ఈ హక్కుల నష్టపరిహారం పొందే హక్కులు ప్రతి ఒక్కరు తాను తీసుకున్న వస్తువుల యొక్క సేవలు సక్రమంగా లేనిచో వాటి తిరిగి పొందడం ఎలాగా అనే విషయం తెలియజేస్తుంది అలాగే పాఠశాలల్లో కళాశాలల్లో విద్యార్థుల తో వినియోగదారుల క్లబ్బులు ఏర్పాటు చేస్తున్నారు.ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం ఇంటిలో ఉన్న చిన్న బిడ్డ దగ్గర నుంచి గృహిణి దగ్గర నుంచి ప్రతి ఒక్కరికి వినియోగ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఉన్నటువంటి ఆధునికరించబడినటువంటి 2019 చట్టం యొక్క గురించి తెలుసుకొని ప్రతి ఒక్కరు కూడా వాటిని వినియోగించుకొని దేశ ప్రగతికి మూలం కావాలని కోరడమైనది గ్రేట్ విజన్ సొసైటీ స్థాపక అధ్యక్షులు డా. జీవీఎస్ బాబు గారు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కవితా రాణి గారు ముఖ్య అతిథులు అడ్వకేట్ బాల జ్యోతి గారు ముత్తు ఆంగ్లమా దిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పట్నం గిరిజమాల్ గారు ఉపాధ్యాయుల బృందం, మరియు ఉపాధ్యాయేతర బృందం పిల్లలు మరియు వృద్ధులు పాల్గొన్నారు

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు ఏర్పాట్లు


వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య



మంత్రాలయం(విజయ సారథి):మండల కేంద్రంలోని రామచంద్రనగర్ కాలనీలోని సెల్ టవర్ ఏరియాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కు శ్రీకారం చుట్టినట్లు వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య తెలిపారు. శనివారం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరాముడు తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి , రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు ఎంపిపి గిరిజమ్మ సూచన మేరకు మండల గ్రాంట్ కింద రూ 17 లక్షల రూపాయలతో అడుగు ఎత్తు పైపులతో 500 మీటర్ల మేరా డ్రైనేజీ వ్యవస్థకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలో రాంపురం రెడ్డి సోదలు భూమి పూజ చేసిన అనంతరం పనులు మొదలు పెడతామని చెప్పారు.

# ఏపియుడబ్ల్యూజే 2025 డైరీ ఆవిష్కరణ చేసిన ప్రదీప్ రెడ్డి

మంత్రాలయం(విజయ సారథి): ఏపియుడబ్ల్యూజే 2025 డైరీ ని వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు, మంచాల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి ఆవిష్కరించారు. శనివారం ఎమ్మిగనూరు లో భీమ నిలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ప్రదీప్ రెడ్డి ఏపియుడబ్ల్యూజే డైరీ ని జర్నలిస్టుల అధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఏపియుడబ్ల్యూజే కమిటీ సభ్యులు ప్రదీప్ రెడ్డి ని శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. విలేకరులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యూజే తాలుకా అధ్యక్షులు వగరూరు జయరాజ్, ప్రధాన కార్యదర్శి హుశేని, కోశాధికారి షాబువలి, కార్యనిర్వాహక కార్యదర్శి సూర్యనారాయణ చార్యులు ,సాగర్,మండల గౌరవాధ్యక్షులు రానోజిరావు, మండల అధ్యక్షులు భీమరాయ, నాగరాజు, శివ రాం, వడ్డే వెంకట్ తదితరులు ఉన్నారు.



# గుంటూరు రాజకీయాల్లో కీలక పరిణామం..

అమరావతి, మార్చి 15: గుంటూరు రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. మేయర్ తన పదవికి రాజీనామా చేశారు. వైసీపీ నాయకుడు కావటి మనోహర్ నాయుడు తన మేయర్ పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాతో గుంటూరు రాజకీయం అనూహ్య మలుపు తిరిగింది. ఈ వ్యవహారంపై అనేకానేక చర్చలు జరుగుతున్నాయి. అయితే, ఆ చర్చలన్నింటికీ చెక్ పెడుతూ మనోహర్ నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తాను మేయర్ పదవికి రాజీనామా చేసినప్పటికీ.. వైసీపీ, జగన్‌ను వదిలే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలు చూస్తున్నారని.. మున్సిపల్ కార్పొరేషన్ చేస్తున్న పనితీరును పత్రికల ద్వారా ప్రజల సభలో అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా సభ నుంచి కమిషనర్ వెళ్లిపోయారని విమర్శించారు. సభలో ఉన్న సభ్యులను అగౌరవ పరుస్తూ సభ నుండి వెళ్లిపోయారన్నారు. జనవరి 8 తేదీన సమావేశం పెట్టాలని లిఖిత పూర్వకంగా అడగడం జరిగిందని మనోహర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్టాండింగ్ కమిటీ ఎమ్మెల్సీ ఎన్నికలు అని చెప్పి కౌన్సిల్ సమావేశం జరుగకుండా 2 నెలలు వాయిదా వేశారని విమర్శించారు. ఈ నెల 6 వ తేదీన కౌన్సిల్ నిర్వహించడానికి కమిషనర్‌కు లెటర్ రాశానని చెప్పారు.బుడమేరు ఘటనలో ఆయన చేసిన అవినీతి బట్టబయలు అవుతుందని కౌన్సిల్ సమావేశం పెట్టడం లేదంటూ మనోహర్ తీవ్ర ఆరోపణలు చేశారు. గుంటూరు నగర పాలక సంస్థలో మేయర్‌కి జరిగిన అవమానం ఏ జిల్లాలో చూసి వుండరన్నారు. స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా తాను వున్నానని.. స్టాండింగ్ కమిటీ సమావేశం ఎప్పుడు పెట్టాలని తనతో చర్చించకుండా నేరుగా సోమవారం పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందన వ్యాఖ్యానించారు. మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రెడ్ బుక్ పాలన సాగిస్తున్నారని వ్యాఖ్యానించారు. నాలుగు సంవత్సరాలు నగరంలో ఎంతో అభివృద్ధి చేశామన్న మనోహర్ నాయుడు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మేయర్‌కి ఎన్నో అవమానాలు చేశారని ఆరోపించారు. నగర పాలక సంస్థలో ఉన్న తన కార్యాలనికి వెళ్ళాలంటే తాళాలు ఉండేవి కావన్నారు. మేయర్ చాంబర్‌లో ఉన్న అటెండెర్స్‌ను తీసేశారి ఆయన ఆరోపించారు. ముగ్గురు ఎమ్మెల్యేలు ఒక కేంద్ర మంత్రి కలిసి కార్పొరేటర్ ఇంటికి వెళ్లి కూరగాయలు కొన్నట్టు వైసీపీ కార్పొరేటర్‌లను కొన్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. 9 నెలలుగా తనను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని.. తప్పుడు కేసులు పెట్టారని మనోహర్ ఆరోపించారు. మేయర్ పదవి వదులుకోడానికి సిద్ధంగా ఉన్నానన్న ఆయన.. వైసీపీ నుండి బయటకు వచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైలం(విజయ సారథి):దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా శని వారం డి. ఎల్. కామేశ్వరి, హైదరాబాద్ వారిచే దేవీభాగవతం పై ప్రవచన కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ 5 పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# ఆత్మకూరు కూరగాయల సంత మార్కెట్ లో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం

నంద్యాల జిల్లా, ఆత్మకూరు పట్టణంలోని స్థానిక కూరగాయల సంత మార్కెట్ లో ప్రతి నెల మూడవ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో కూరగాయల సంత మార్కెట్ వ్యాపారులు, మున్సిపల్ ఉద్యోగులు, సచివాల సిబ్బంది పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, 11వ వార్డు కౌన్సిలర్ షఫీవుల్లా, తెలుగుదేశం పార్టీ నాయకులు శాలి పైల్వాన్, అమ్ముల్లా, కార్పెంటర్ మున్నా, కూరగాయలు వ్యాపారస్తులు హాసన్ ఖాన్, లక్ష్మిరెడ్డి, పైల్వాన్, సయ్యద్, సలాం ఖాన్, రఫీక్, సలీం, కలిముల్లా, మోమిన్ ఇమామ్, అమీర్, వహీద్, ఉల్లిగడ్డల మాలిక్ మొదలగు వారు పాల్గొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com